Vist us @ www.sooryasena.com

RNI.No.: TELTEL/2023/85598

# సూర్యసేన

మా అక్షరం ప్రజల మార్పు కోసం

తెలుగు దిన పత్రిక

Published from: Nalgonda - Hyderabad - Warangal - Khammam - Karimnagar - Mahabubnagar - Vijayawada - Guntur - Kurnool

గురువారం THURSDAY || 14.05.2026 || నల్గొండ NALGONDA || సంపుటి (Volume): 3 సంచిక (Issue) : 240 || పేజీలు (Pages) : 8 వెల (Rs.) : 2/- || ఎడిటర్: పాల్వాయి జానయ్య Editor: Palvai Janaiah




## కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

# రైతులు, రైల్వేలు, పరిశ్రమలకు భారీ ఊతం

**ఢిల్లీ,** మే, 13 (సూర్యసేన ప్రతినిధి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం బుధవారం ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగుతున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరలఅమలుకు కేంద్ర కేబినెట్ రూ. 2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది. ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా పంటలకు క్వింటాకు పెంచిన రేట్లు ఇలా ఉన్నాయి. వరి (సాధారణ రకం) – రూ.2441 వరి (గ్రేడ్ ఏ)–రూ.2461 హైబ్రిడ్ జొన్నలు – రూ.4023 మల్దండి జొన్నలు – రూ.4073 సజ్జలు – రూ. 2900 రాగులు – రూ.525 మొక్కజొన్న–రూ. 2410 కందులు – రూ. 8450 పెసర్లు – రూ.8780 మినుములు – రూ.8200 పత్తి (మధ్యరకం) – రూ.8267 పత్తి (లాంగ్ రకం) – రూ. 8667 వేరుశనగ – రూ.7517 పొద్దుతిరుగుడు – రూ.8343 సోయాబీన్ – రూ.5708 నువ్వులు – రూ.10,346 ఒడిసలు – రూ.10,052 దేశంలో బొగ్గు వినియోగాన్ని ఆధునికీకరించేందుకు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు రూ.37,500 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ



ప్రాజెక్టు ద్వారా దిగుమతి ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు దేశీయ పరిశ్రమలకు మద్దతు లభించనుంది. గుజరాత్‌లో సర్కేజీ– ధోలేరా మధ్య సెమీ హైస్పీడ్ డబుల్ రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ.20,065 కోట్ల వ్యయాన్ని కేటాయించింది. రైల్వే కనెక్టివిటీ మెరుగుపడి పారిశ్రామిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. మహారాష్ట్రలోని నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆధుని కీకరించేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త సదుపాయాలు, విస్తరణ పనులతో విమానాశ్రయ సేవలు మరింత మెరుగుపడనున్నాయి. దీని ద్వారా ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నిర్ణయాలతో వ్యవసాయం, రైల్వేలు, ఇంధన రంగం, విమానయాన రంగాలకు భారీ ప్రోత్సాహం లభించనుంది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది..

# దుబారా ఖర్చులను తగ్గిద్దాం..: చంద్రబాబు



అమరావతి, మే, 13 (సూర్యసేన ప్రతినిధి): పశ్చిమాసియా యుద్ధ పరిస్థితుల వల్ల దేశంపై పలు విధాలుగా భారం పడుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చం ద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించిన పొదుపు సూచనలపై సీఎం స్పందించారు. నిడమర్రులో సీఎం చంద్రబాబు బుధవారం పర్యటించారు. కిమ్స్ ఆస్పత్రికి భూమి పూజ చేశారు.
బైసర్ స్కిల్ వర్సిటీ నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, అమలాపురం ఎంపీ హరీశ్ బాలయోగి, మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ప్రధాని ప్రకటించిన 8 పొదుపు సూచనలు పాటించాలని ప్రజలకు సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మరో రెండు రోజుల్లో ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వ పరంగా కూడా ఓ కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో ప్రభుత్వాలతో పాటు... ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలని సూచించారు.

# కేరళ కాంగ్రెస్‌లో ముసలం..

## కేసీ వేణుగోపాల్‌కు సీఎం పదవి.. వ్యతిరేకిస్తున్న వీడీ సతీషన్..?




కేరళ మే, 13 (సూర్యసేన ప్రతినిధి): ఇటీవల జరిగిన ఐదు అసెంబ్లీలకు సంబంధించి నాలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు కొలువుదీరాయి. నాలుగు రాష్ట్రాల్లో సీఎంలు ప్రమాణ స్వీకారం చేశారు. కానీ, కేరళలో మాత్రం ఇంకా సీఎం ఎంపిక పూర్తి కాలేదు. కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు. దీనంతటికీ కారణం.. కేరళ కాంగ్రెస్ పార్టీలోని వర్గ విభేధాలే. సీఎం అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఎటూ తేల్చడం లేదు. సీఎం ఎంపిక విషయంలో కేరళ కాంగ్రెస్ పార్టీలో ముసలం ఏర్పడినట్లు కనిపిస్తోంది. కేరళలో కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యూడీఎఫ్ కూటమికి అధికారం దక్కింది. ఇంతకుముందు అధికారంలో ఉన్న ఎల్డీఎఫ్ కూటమి ఓడిపోయింది. దీంతో యూడీఎఫ్ అధికారం చేపట్టాలి. ఈ కూటమిలో అత్యధిక సీట్లతో కాంగ్రెస్ పార్టీకి సీఎం పదవి దక్కాలి. కానీ, పార్టీ అగ్రనేతల మధ్య సీఎం సీటు విషయంలో బేధాభిప్రాయాలున్నాయి. సీఎం పదవి కోసం కాంగ్రెస్ నుంచి కేసీ వేణుగోపాల్, వీడీ సతీషన్, రమేష్ చెన్నితల పోటీ పడుతు న్నారు. వీరిలో కేసీ వేణుగోపాల్ పేరే ప్రముఖంగా వినిపిస్తోంది. ఎక్కువ మంది ఎమ్మెల్యేల మద్దతుతోపాటు, అధిష్టా నం మద్దతు కూడా ఆయనకే ఉంది. అయితే, ఆయనను సీఎం చేయడాన్ని సతీష్ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వేణుగోపాల్‌ను సీఎంగా ఎన్నుకుంటే ఆయన తన ఎంపీ స్థానానికి రాజీనామా చేయాలి. అలాగే, మరో చోట ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్ని కవ్వాలి. అంటే, తను రా జీనామా చేసిన స్థానంతోపాటు కొత్తగా పదవి కోసం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది.
దీంతో రెండు చోట్ల ఎన్నిక జరగాలి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది పార్టీకి అంత మంచిది కాదని సతీషన్ వర్గం అంటోంది. ఒకవేళ వేణుగోపాల్‌ను సీఎం చేస్తే.. తాను ఆ మంత్రివ ర్గంలో చేరబోనని కూడా సతీషన్ తెలిపారు. దీంతో ఈ ఇద్దరి వర్గాలు పార్టీలో విబే ధాలు తీసుకొచ్చాయి. అలాగే, రమేష్ చెన్నితల వర్గం కూడా సీఎం పదవి కోసం గట్టి ప్రయత్నాలే చేస్తోంది. దీంతో ఎవరికి పదవి ఇవ్వాలో తెలియక కాంగ్రెస్ సతమతమవుతోంది.

# ఇక నుండి ప్రతీ ఆదివారం పెట్రోల్ బంకులు బంద్..!

## పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,మే 13:**దేశంలో పెరుగుతున్న ఇంధన అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. మే 14 నుంచి దేశంలోని ఎనిమిది ప్రధాన రాష్ట్రాల్లో ప్రతి ఆదివారం పెట్రోల్ బంకులను మూసివేసేలా నిబంధనలు అమలు చేయనున్నట్లు సమాచారం. ఇంధన పొదుపు విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ స్వయంగా ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పటికే ఇంధన కొరతను దృష్టిలో ఉంచుకుని ప్రధాని తన కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్యను తగ్గించుకున్నారు. అనవసరపు ఇంధన వృధాను అరికట్టేందుకు ఆయన తన పర్యటనల్లో పొదుపు చర్యలు ప్రారంభించారు. ప్రధాని తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.



## 144 ఓట్లతో...

# బలపరీక్షలో నెగ్గిన సీఎం విజయ్

చెన్నై మే, 13 (సూర్యసేన ప్రతినిధి): తమిళనాడు అసెంబ్లీలో ఇవాళ సీఎం విజయ్ బలపరీక్షలో నెగ్గారు. ఆయనకు అనుకూలంగా 144 మంది ఓటేశారు. 22 మంది వ్యతిరేకంగా ఓటేశారు. అయిదుగురు ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఇక డీఎంకే పార్టీ సభ నుంచి వాకౌట్ చేసింది. ఆ పార్టీకి 59 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అన్నాడీఎంకే రెబల్స్ .. టీవీకేకు అనుకూలంగా ఓటేశారు. కానీ పళనిస్వామి వర్గం మాత్రం వ్యతిరేకంగా ఓటేసింది. టీవీకే పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో 108 స్థానాల్లో నెగ్గింది. విజయ్ రెండు చోట్ల నెగ్గడంతో ఓ స్థానం ఖాళీ అయ్యింది. ఇక ఒక్క ఓటుతో గెలిచిన టీవీకే ఎమ్మెల్యే.. బలపరీక్షలో పాల్గొనలేదు. అయితే విశ్వాసపరీక్ష కన్నా ముందే కాంగ్రెస్‌తో పాటు వామపక్షాలు విజయ్‌కు మద్దతు ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళనాడు అసెంబ్లీలో 117 మ్యాజిక్ మార్క్. బలపరీక్షపై చర్చ తర్వాత తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ మాట్లాడారు. తమ సర్కారు సెక్యులర్ విధానానికి కట్టుబడి ఉందన్నారు. తమ ప్రభుత్వం వేగవంతమైన గుర్రం తరహాలో పనిచేస్తుందని, కానీ హార్స్ ట్రేడింగ్‌కు పాల్పడదని చెప్పారు.
గత ప్రభుత్వాలకు చెందిన అన్ని సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం



కొనసాగిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.
అన్ని పార్టీలకు చెందిన సభ్యులు విశ్వాస పరీక్షచర్చలో పాల్గొన్న తర్వాత విజయ్ మాట్లాడారు. ఓటింగ్‌కు ముందు సభా డోర్లను మూసివేయాలని స్పీకర్ జేసీడీ ప్రభాకర్ ఆదేశించారు. ఎమ్మెల్యేలు ఎవరి సీట్లలో వారే కూర్చున్నారు. బ్లాక్ వారిగా ఓటింగ్ ప్రక్రియ నిర్వహించారు.

## పొదుపు సూత్రాలు తెలంగాణకు

# డబ్బులు మాత్రం ఏపీకి

## ప్రధాని మోదీపై కవిత సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, మే, 13 (సూర్యసేన ప్రతినిధి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు



కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయహోదా కోసం కేంద్ర ప్రభు త్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు.

# ఆస్పత్రిలో చేరిన సోనియా గాంధీ..



**న్యూఢిల్లీ** మే, 13 (సూర్యసేన ప్రతినిధి): కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియాగాంధీ తాజాగా ఆస్పత్రిలో చేరారు. గురుగ్రామ్‌లోని మేదాంత– – ద మెడిసిటీ ఆస్పత్రిలో చేరినట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, సోనియా గాంధీ సాధారణ చెకప్ కోసం చేరారా.. లేక ఏదైనా అనారోగ్య కారణంతో చేరారా అనే విషయంలో అధికారిక ప్రకటన రాలేదు. ఈ విషయంలో పార్టీ నేతల నుంచి ఎలాంటి అధికారిక సమాచారం లేదు. అయితే, సాధారణ చెకప్ కోసమే సోనియా గాంధీ ఆస్పత్రిలో చేరినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు నాలుగు రోజులుగా సోనియా గాంధీ ఈ ఆస్పత్రిలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కొంతకాలంగా సోనియా అనారోగ్యంతో బాధపడుతున్నారు.

# బండి భగీరథ్ అరెస్ట్‌ను ఆపడం ఎవరి వల్లా కాదు: టీపీసీసీ చీఫ్

**హైదరాబాద్** మే, 13 (సూర్యసేన ప్రతినిధి): బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసు వ్యవహారంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం హైదరాబాద్‌లో మహేశ్ కుమార్ గౌడ్ చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం జరగడం లేదని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతూనే ఉందని చెప్పారు. తప్పకుండా భగీరథ్‌ను అరెస్ట్ చేస్తారని.. ఇందులో అనుమానమే లేదని అన్నారు. అరెస్ట్ అవ్వకుండా ఆపడం ఎవరి వల్లా కాదని చెప్పారు. భగీరథ్‌ను తప్పించే అవసరం మాకు లేదని వెల్లడించారు.



# ప్రజల వద్దకే పోలీస్ సేవలు అందిస్తున్నాం...





– జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**సూర్యాపేట టౌన్, మే 13 (సూర్య సేన) :** పట్టణ పోలీసుల అధ్వర్యంలో పట్టణ కేంద్రం ఇందిరమ్మ కాలనీ నందు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమం నిర్వించడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ హాజరై సామాజిక అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పి కాలనీ ప్రజలతో మాట్లాడారు. ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు మరింత పోలీసు సేవలను చేరువ చేస్తూ సంఘటనలపై సమాచారం అందిన వెంటనే బాధితుల ఇంటికి వెళ్లి పిర్యాదులు తీసుకుని ఇంటివద్ద నుండే కేసులు నమోదు చేస్తున్నాం అన్నారు. జిల్లా పోలీసు శాఖ పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహిస్తూ సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య వంతం చేస్తున్నాం అన్నారు. మంచి నడవడిక ఉన్నవారికి ఫ్రెండ్లీ పోలీస్, చెడు అలవాట్లు, అసాంఘిక చర్యలకు పాల్పడే వారికి చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం అన్నారు. కాలనీలో ఎవరైనా అసాంఘిక చర్యల పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపినారు, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు. అపరిచితులకు వ్యక్తిగత గుర్తింపు కార్డ్స్ ఆధార్, పాన్, లైసెన్స్, ఓటర్ గుర్తింపు కార్డ్స్ ఇవ్వవద్దు, వ్యక్తిగత వివరాలు, గుర్తింపు కార్డులు అపరిచితులు ఇస్తే సైబర్ మోసగాళ్ళు వాటితో ఇతర రాష్ట్రాల్లో బ్యాంక్ ఖాతాలు తెరచి నేరాలకు పాల్పడతారు, మీకు తెలియకుండానే కేసుల్లో చిక్కుకుంటారు అన్నారు, సైబర్ మోసాలకు గురైతే 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని కోరారు. ఆడవారు ఇండ్లలో కూర్చుని డబ్బు సంపాదించవచ్చు అని ఇచ్చే ప్రకటనలు నమ్మివద్దు, తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బు అనే కేటుగాళ్ల మాటలు నమ్మి డబ్బులు చెల్లించవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్తులో దాని ప్రభావం మన పిల్లల పై పడుతుంది. గంజాయి వినియోగం ప్రమాదకరం, ఇది నేరం దీనికి దూరంగా ఉండాలి, మన కాలనీలోకి గంజాయి లాంటి మాదకద్రవ్యాలు రానివ్వొద్దు. పిల్లల అలావాట్లపై నిఘా ఉంచాలి, వారు ఎక్కడ తిరుగుతున్నారు, ఏ సమయానికి స్కూల్, కాలేజీలకు వెళుతున్నారు ఏ సమయానికి ఇంటికి వస్తున్నారు, ఎలాంటి అలవాట్లకు అలవాటు పడుతున్నారు గమనించాలి, సమయ పాలన లేకపోతే పిల్లలను మందలించి సక్రమ మార్గంలో నడిపించాలి. గొడవలు పడి, సమస్యలు సృష్టిస్తూ, ఇతరులను ఇబ్బందులకు గురి చేస్తూ పోలీస్ రికార్డ్స్ లో షీటర్ గా నమోదైతే జీవితకాలం సమస్యలు వస్తాయి. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దు, కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదానికి గురైతే కుటుంబ సమస్యలు ఎదుర్కుంటుంది. మహిళలకు గౌరవం ఇవ్వాలి, వారిని వేదింపులకు గురి చేస్తే జైలు శిక్షలు తప్పవు అని హెచ్చరించారు. కాలనీలో అందరూ కలిసి మెలిసి ఉండాలి, యువత చెడు వ్యసనాలకు అలవాటు పడవద్దు, అసాంఘిక చర్యలకు పాల్పడవద్దు అన్నారు. అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి, పిల్లలను ప్రయోజకులను చేయాలని అన్నారు. చేసి కష్టం వృదా చేయకుండా ఆర్థిక క్రమశిక్షణ తో అభివృద్ధి పథంలో నడవాలని ఎస్పి ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ ప్రసన్న కుమార్, ఎస్ఐ లు శివతేజ, మహేందర్ నాథ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి:

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**భానుపురి, మే 13 (సూర్య సేన) :** మిల్లర్లు తరుగు పేరుతో కోత విధిస్తే కఠిన చర్యలు తప్పవు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ కె. నరసింహాతో కలిసి ఆయన మునగాల మండలంలోని బాలాజీ రైస్ మిల్, కోదాడ మండలంలోని శ్రీ వాసవి మాతా రైస్ మిల్, శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్, అలాగే అనంతగిరి మండలంలోని పద్మావతి, వెంకటేశ్వర, మరియు లక్ష్మి రైస్ మిల్లులను సందర్శించారు. మిల్లులలో జరుగుతున్న ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను వారు పరిశీలించారు. అనంతరం మీడియాతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితిని వివరించారు. జిల్లాలో ఈ సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, ప్రస్తుతం 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరకు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా కొనుగోలు చేసి మిల్లులకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగిలిన ధాన్యాన్ని త్వరితగతిన సేకరించి, బ్యాగింగ్ పూర్తి చేసి మిల్లులకు చేర్చేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామన్నారు. ధాన్యం సేకరణను వేగవంతం చేసేందుకు పోలీస్, రెవెన్యూ, మరియు రవాణా శాఖల సమన్వయంతో కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని లారీలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మిల్లుల వద్ద అన్ లోడింగ్ సమస్యలు తలెత్తకుండా అదనపు గోదాములను గుర్తించామని, హమాలీల సంఖ్యను రెండింతలు పెంచి పనులను వేగవంతం చేస్తున్నామని పేర్కొన్నారు. కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాల్లోని మిల్లులతో సమన్వయం చేసుకుంటూ ఈ ప్రక్రియను వేగవంతం





చేస్తున్నామని చెప్పారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి తరుగు పేరుతో కోతలు విధిస్తే సహించేది లేదని మిల్లర్లను హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకునేందుకు సివిల్ సప్లై మరియు రెవెన్యూ అధికారులతో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, మునగాల తహసిల్దారు సరిత, కోదాడ తహసిల్దార్ సంతోష్ కిరణ్, అనంతగిరి తహసిల్దారు హిమబిందు మిల్లర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడవద్దు, జిల్లా యంత్రాంగం అండగా ఉన్నది





– మిల్లర్లు వరి ధాన్యం సేకరణ, దిగుమతిలో వేగంగా పనిచేయాలి.

– ఇతర శాఖల సమన్వయంతో వరి ధాన్యం రవాణాకు వాహనాలను సమకూరుస్తున్నాము

– జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**నల్గొండ, మే 13 (సూర్య సేన) :** ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యాన్ని మిల్లర్లకు చేర్చడం కోసం రవాణా వాహనాలను సమకూర్చడంలో భాగంగా బుధవారం సూర్యాపేట రూరల్ పరిధి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద ట్రాన్స్పోర్ట్ శాఖ,

రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల అధికారుల సమన్వయంతో లారీల యజమానులతో, డ్రైవర్లతో మాట్లాడి వరి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు చేరవేయాలని, దీనికోసం లారీ డ్రైవర్లు యజమానులు సహకరించాలని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ కోరారు. అనంతరం చివ్వెంల మండల పరిధి జాతీయ రహదారి వెంట ఉన్న నవరత్న ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ నందు ధాన్యం దిగుమతి, సేకరణను అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కల్లాలలో వరి ధాన్యం తడిచి రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున మిల్లర్లు వారి ధాన్యం సేకరణ, దిగుమతిలో వేగం పెంచాలని, ఎక్కువ మొత్తంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు, చిన్న తరహా మిల్లర్లు కూడా వరి ధాన్యం సేకరణకు ముందుకు రావాలని కోరారు. ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ నందు హమాలీలతో మాట్లాడి వేగంగా ధాన్యాన్ని దిగుమతి చేయాలని కోరారు. రైతన్నలకు జిల్లా యంత్రాంగం అండగా ఉన్నది, ఆందోళన చెందవద్దని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ రెవెన్యూ సివిల్ సప్లై శాఖలతో సమన్వయంగా పోలీసులు పనిచేసి రవాణా వాహనాలను లారీలను సమకూర్చడం జరుగుతుందన్నారు. అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారి అధికారులు, సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, స్థానిక ఎస్సైలు బాలు నాయక్, మహేష్, తన శాఖల సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు....

– ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు పాల్పడుతూ, రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్.

**నల్గొండ క్రైమ్, మే 13 (సూర్య సేన) :** రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటానికి నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ తెలిపారు. బుధవారం మిర్యాలగూడ పరిధిలోని వసుంధర, ఆర్.ఎస్.వి, అనంతసాయి, పారాబాయిల్డ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన



ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మొదటి ప్రాధాన్యతతో అన్లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. మిల్ పాయింట్‌కు వచ్చిన ప్రతి లారీని 12 గంటల లోపు అన్లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం లేదా రైతులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున ప్రతి మిల్ పాయింట్ వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నల్లగొండ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కొంతమంది కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, మధ్యవర్తులు రైతులను మోసం చేస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ తెలిపారు. రైతుల కష్టార్జిత ధాన్యంపై ఎలాంటి అక్రమాలు, దోపిడీలు, బెదిరింపులు జరిగినా సహించబోమని స్పష్టం చేశారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో “తాలు” పేరుతో ఒక్కో ధాన్య బస్తాకు రెండు నుంచి మూడు కిలోల వరకు అధిక తూకం



వేస్తూ రైతులను నష్టపరుస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. అదేవిధంగా మిల్లులకు ధాన్యం చేరుకున్న తర్వాత బస్తా కొద్దీ కటింగ్‌లు వేయడం, నాణ్యత పేరుతో రైతులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం, “ఏ గ్రేడ్ ధాన్యాశీ అని నిర్ధారించి ట్రక్ సీట్ రాసి మిల్లుకు పంపించిన తర్వాత మిల్లర్లు బి గ్రేడ్ కింద దిగుమతి చేసుకుంటామని రైతులను ఇబ్బంది పెడుతూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గించి చెల్లింపులు చేయడం వంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఇది చాలదన్నట్లు కొంతమంది లారీ యజమానులు, హమాలీలు బస్తాకు అదనంగా రూ.2 చెల్లిస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రైతుల బలహీన పరిస్థితిని ఆసరాగా చేసుకుని డబ్బులు డిమాండ్ చేయడం, బలవంతపు వసూళ్లకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, రవాణాదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతుల నుండి ఎలాంటి అక్రమ వసూళ్లు చేసినా, అధిక తూకం వేయించినా, కటింగ్‌లు పెట్టినా, చెల్లింపుల్లో మోసాలకు పాల్పడినా సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే రైస్ మిల్లర్లు ప్రభుత్వ ధాన్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రైవేట్ ధాన్యాన్ని ముందుగా దించుకుంటే లేదా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న పది రోజుల పాటు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని, ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు. రైతులు ఎవరైనా ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, అదనపు వసూళ్లు, బెదిరింపులు, మోసాలకు గురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రెవెన్యూ, వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణ చేపడుతున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్బి సీఐ ఆదిరెడ్డి, రూరల్ సిఐ పి.ఎన్.డి ప్రసాద్, రూరల్ ఎస్.ఐ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు పాటించాలి:

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, మే 13 (సూర్య సేన): భారత సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు మరియు నూతన ఘన వ్యర్థాల నిర్వహణ నియమాలు -- 2026 (రాశీశ్రీఅస ఔుర్వ మీుఖుస్త్రవఎవత్ =బశ్రీవం-2026) ప్రకారం జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసి, ఘన వ్యర్థాల నిర్వహణకు

శానిటేషన్ ప్లాన్ ను గ్రామ పంచాయతీలు మరియు మునిసిపాలిటీలు ప్రతిపాదనలు సిద్ధం చేసి వచ్చే 15 రోజుల్లోగా యాక్షన్ ప్లాన్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సాలిడ్ వేస్ట్ డిస్ట్రిక్ట్ మానిటరింగ్ కమిటీ సమీక్షా సమావేశములో ఆదేశించారు. ప్రతి వ్యర్థ ఉత్పత్తిదారుడు ఘన వ్యర్థాల వల్ల పర్యావరణ కాలుష్యం కలగకుండా నివారించుటకు లేదా తగ్గించుటకు తగిన చర్యలు తీసుకోవాలి. తమ వద్ద ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను ఉత్పత్తి అయ్యే చోటనే నాలుగు వేర్వేరు విభాగాలుగా అవి తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలు వేరు చేయాలి. ఘన వ్యర్థాలను వీధులలో, బహిరంగ ప్రదేశాలలో, ఇంటి బయట, కాలువల్లో లేదా నీటి వనరులలో వేయరాదు కాల్చరాదు, పాతి పెట్టరాదు. అన్ని గేటెడ్ కమ్యూనిటీలు, సంస్థలు, అన్ని రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, మార్కెట్ అసోసియేషన్లు, హోటల్లు, రెస్టారెంట్లు ఈ నియమాలను స్థానిక సంస్థలు మరియు మునిసిపాలిటీల భాగస్వామ్యంతో తప్పక పాటించాల్సినది: (భారీ వ్యర్థాలను ఉత్పత్తి చేసేవారు): ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ (జుదీఔ+=) నమోదుచేసుకోవాలి. మూల స్థాయిలో వ్యర్థాలను వేరు చేయాలి. తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, శానిటరీ వ్యర్థాలు, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలు గా నాలుగు రకాలుగావేర్వేరు విభాగాలుగా డస్ట్ బీన్లు ఏర్పాటు చేయాలి. వ్యర్థాలను వ్యర్థ నిర్వహణ కేంద్రానికి గాని లేదా చెత్త వాహనమునకు గాని అందించాలి. బయో మెడికల్ వ్యర్థాలను ఎస్డబ్ల్యూఎం రూల్స్ -2026 ప్రకారం ఘన వ్యర్థాలలో కలపరాదు. సహజంగా కుళ్ళిపోయే వ్యర్థాలను తమ ప్రాంగణంలోనే కంపోస్టింగ్ లేదా బయో మెతనేషన్ ద్వారా శుద్ధి చేసి నిర్వహించాలి.

మిగిలిన అవశేష వ్యర్థాలు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీ వారు సూచించిన విధంగా వ్యర్థాలు సేకరించే వారికి లేదా ఏజెన్సీ లకి అప్పగించాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శిరీష, డిఆర్డిఓ పిడి సన్యాసయ్య, డిపిఓ యాదగిరి, మున్సిపల్ కమిషనర్ లు సూర్యాపేట, కోదాడ, హుజూర్నగర్, నేరేడుచర్ల హనుమంత రెడ్డి, రమాదేవి, శ్రీనివాసు, తదితరులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంట్లో పని మనుషులని పెట్టుకుంటున్నారా, పూర్వాపరాలు పరిశీలించండి



– నేపాల్ వారిని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే వారిని పనిలో పెట్టుకునే ముందు వారి గత చరిత్ర తెలుసుకోవడం మంచిది.

– జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**సూర్యాపేట క్రైమ్, మే 13 (సూర్య సేన) :** నేపాల్ నుండి కానీ ఇతర రాష్ట్రాల నుండి కానీ మన జిల్లాకు పని నిమిత్తం వస్తూ ఉంటారు, ఇలాంటి వారిని పనిలో పట్టుకోవడానికి ముందు, ఇండ్లు అద్దెకు ఇచ్చే ముందు వారి గత వివరాలు, నేర చరిత్ర తెలుసుకోవాలి, ఇలాంటి వారి వివరాలు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి, వారి వివరాలు పోలీసు స్టేషన్ నందు నమోదు చేయాలి జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ సూచించారు. పని పెట్టుకునే వారి సమాచారం, కొత్తవ్యక్తులకు ఇండ్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారి వివరాలు పోలీసులకు తెలిపి గత చరిత్ర తెలుసుకోవాలి, నేర చరిత్ర కలిగిన వ్యక్తులను పని లో పెట్టికోవద్దని కోరారు. నేరాల నిర్మూలన, దొంగతనాల నిర్మూలనలో పోలీసు వారికి సహకరించాలని కోరారు. ఇంట్లో పని మనుషులుగా చేరిన పనివారు దోపిడీలకు, దొంగతనాలకు, దాడులకు, అగాయత్యాలకు పాల్పడుతున్న సంఘటనలు, కేసులు నమోదు అవుతున్నాయి, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలకు ముఖ్య సూచనలు చేశారు. ఇంట్లో పని



మనుషులని పెట్టుకునే ముందు వారి పూర్వాపరాలు పరిశీలించాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రజలు ముందస్తుగా అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొత్తవ్యక్తులను, గుర్తింపు లేని వారిని చేరదీస్తే వారి నుండి అపాయం సంభవించే అవకాశం ఉందని గుర్తు చేశారు. పథకం ప్రకారం పనిలో చేరి నేరాలకు పాల్పడతారని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

ప్రజల రక్షణలో జిల్లా పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని తెలిపారు. అనుమానిత వ్యక్తుల సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు డయల్ 100 కు, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712686026, 8712686057 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# వందే సంతం శ్రీ హనుమంతం ఆడియో వీడియో ఆవిష్కరణ



**రంగారెడ్డి, మే 13 (సూర్య సేన) :** శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శ్రీమతి గొల్లపూడి శేషగిరి మాతృమూర్తి చేతుల మీదగా వందే సంతం శ్రీ హనుమంతం దివాకర్ల సురేఖ మూర్తి, సోదరి రావూరి మాధవి కలిసి గానం చేసిన ఆడియో వీడియో ఆవిష్కరణ కు తెలంగాణ సారస్వత పరిషత్ మంగళవారం రాత్రి వేదిక అయ్యింది. కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త జనరల్ మేనేజర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వ్యాఖ్యాన విశారద, వెంకట్ గరికపాటి మాట్లాడుతూ, శ్రీరాముడి కథలో హనుమంతుడికి చాలా విశిష్టమైన పాత్ర ఉందని రాముని దాసుడైన హనుమంతుడు భక్తికి, శక్తికి, ప్రత్యేకగా నిలుస్తాడని వారిద్దరి మధ్య ఉన్న బంధం భగవంతుడికి భక్తుడికి మధ్య ఉండే అవినాభావ సంబంధాన్ని తెలియజేస్తుందని శ్రీరాముడి కోసం కొండనైనా ఎత్తి తీసుకు రాగలిగే శక్తి హనుమంతుడిది అని అన్నారు. శ్రీరామ సాంస్కృతిక సేవ సంస్థ ఏ కార్యక్రమం చేసిన ఒక వినూత్న రీతిలో ఉంటుందని, ఎందరో వర్ధమాన గాయనీ గాయకులకు వేదికలు అందజేస్తున్న గొర్తి చంద్రశేఖర్ అభినందనీయుడని అన్నారు. ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేష్ మాట్లాడుతూ, సంగీతానికి ఎల్లలు లేవని ప్రాంతీయ విభేదాలు ఉండవని, యువ గాయని గాయకులు అద్భుతంగా గానం చేసిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను సనాతన సాగరంలోకి తీసుకు వెళ్లిందని అన్నారు. మరో అతిధి సాహితీవేత్త, దూరదర్శన్ విశ్రాంత అధికారి,డాక్టర్ ఓలేటి పార్వతీశం మాట్లాడుతూ, మనిషిలోని క్రోధం, లోభం, మదం, మాత్సర్యం, భయం, వంటి దుర్మార్గాలను ప్రోత్సహిస్తున్న కొద్ది అవి పెట్రేగిపోతుంటాయని వాటిని అదుపు చేయడానికి సంగీతం ఒక సాధనమని అన్నారు. సంగీతంతో మనం ప్రయాణించడం మన గురించి మనం ఆలోచించుకోవడం మంచి మనిషిగా బతకడం మనుషులందరినీ సమానత్వ భావనతో ప్రేమించడం నేటి యువత నేర్చుకోవాలని ఆకాంక్షించారు, లిటిల్ మ్యూజీషియన్ అకాడమీ అధినేత గాయకులు, స్వరకర్త డాక్టర్ కోమండూరి రామాచారి మాట్లాడుతూ ఆధ్యాత్మికత అంటే సంసారాన్ని వదిలి అడవులకు వెళ్లడం కాదని, మనం చేసే ప్రతి పనిలోనూ దైవత్వాన్ని చూడడం, నిస్వార్ధంగా వ్యవహరించడం, అంతటా ఆ పరమాత్ముడే ఉన్నాడు, అనే భావనను అలవర్చుకోవడమే ఆధ్యాత్మిక సారాంశమని ఇవి మనిషిని అహంకారం నుండి విముక్తిని చేసి విజయాన్ని ప్రసాదిస్తుందని జీవిత లక్ష్యాన్ని చేరుకునే క్రమంలో మనిషి అనేక ఒత్తిళ్లకు ఓటములకు లోను అవుతాడని అటువంటి సమయంలో ఆధ్యాత్మికత కు సంగీతాన్ని జోడిస్తే ఒక దిక్సూచిలా పనిచేస్తుందని, ఆధ్యాత్మికతను సంగీతాన్ని ఒకదానికొకటి విడదీయలేనివని సాధారణంగా మనం జీవిత లక్ష్యం అంటే లౌకిక విజయాలైన ఉద్యోగం, డబ్బు, హోదా, తదితరాలే అనుకుంటాం కానీ ఆధ్యాత్మిక లక్ష్యం పరమార్థాన్ని వెతుకుతుందని లౌకిక లక్ష్యాలు సౌకర్యాలను ఇస్తాయని కానీ ఆధ్యాత్మిక లక్ష్యం సంతృప్తిస్తుందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆపోస్ అధ్యక్షులు ప్రముఖ గాయకులు కె ఎస్ ఆర్ మూర్తి పాల్గొన్నారు.

**– అలరించిన సంగీత విభావరి**

ప్రముఖ వాగ్గేయకారులు రచించిన అనేక భక్తి రస గీతాలను యువ గాయనీ గాయకులు ఆలపించి తెలంగాణ సారస్వత పరిషత్ లో ఒక ఆధ్యాత్మిక వాతావరణాన్ని చవిచూపారు. ప్రముఖ గాయని శశికళ స్వామి పిబరే రామరసం అనే పాటతో ప్రారంభించగా, సాహితీ వాచస్పతి పాడిన దేవదేవం భవతి, శ్రీ ప్రజ్ఞ పాడిన గోవిందా గోవిందా, పవన్ ఉమాపతి అది చూడరే పెద్ద హనుమంతుడు అని పాడితే



ప్రేక్షకులు విశేషంగా స్పందించారు. తన్వి మంజుల సాయి రామ ప్రభు, రామదాసు కీర్తనలు ఆలపించి అలరించారు. సాయి సంపద ఒక్కడే అని పడితే ప్రణతి రామచంద్రుడితడు శ్రీరంగ ఆశ్రిత్రా రాఘవ,హనుమంత అనే పాట పాడి అందరినీ అలరించారు. పవన్ ఉమాపతి అయోధ్య రామ, హిమబిందు ఓ రఘువీరా అని పాడితే, సంగీత సితారే వ్యవస్థాపకులు నంది అవార్డు గ్రహీత వినోద్ బాబు ఆధ్వర్యంలో వర్ధమాన గాయని గాయకులంతా ఆలపించిన నమో ఆంజనేయం పాట కార్యక్రమానికి హైలైట్ గా నిలిచింది ఇంకా కార్యక్రమంలో ప్రముఖ గాయని మణి సింగిగ్ స్టార్ సినీ నేపథ్యగాయని విజయలక్ష్మి, శ్రావ్య స్వర రంజని సంగీత గురువు ప్రముఖ గాయని శశికళ స్వామి తమ గొంతులను సవరించుకున్నారు. వర్ధమాన గాయనీ గాయకులు పాడిన పాటలకు కీబోర్డుపై నంది అవార్డు గ్రహీత వినోద్ బాబు, ప్యాడ్స్ పై ప్రశాంత్, తబలాపై సాయి చరణ్ ( పాటల పల్లకి ఫేమ్ ), ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అసాంతం శ్రీరామ సాంస్కృతిక సేవా సంస్థ అధినేత గొర్తి చంద్రశేఖర్ మార్గదర్శనంలో కొనసాగగా కార్యక్రమాన్ని రవికుమార్ సమన్వయం చేశారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పథకాల ప్రధానం



**– బడంగ్ పేట డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని ప్రసాద్**

**రంగారెడ్డి, మే 13 (సూర్య సేన) :** బడంగ్ పేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రతిభావంతులైన విద్యార్థులకు బంగారు పథకాల ప్రధానం చేసే కార్యక్రమం బుధవారం నాడు జరిగింది. అని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని ప్రసాద్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం విద్యా వారోత్సవాలలో భాగంగా ప్రతిభ మెరిట్ విద్యార్థులు ఉత్తమ ఉపాధ్యాయుల సత్కారం కార్యక్రమం సందర్భంగా డిగ్రీ కళాశాల బంగారు పతకాల ప్రధాన ఉత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించినట్లు డాక్టర్ చలసాని ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బంగారు పతకాలు ప్రచారంచేసిఅభినందించారు .విద్యార్థులు విద్యారంగంలో మరింత ఉన్నత స్థానాల్లోకి చేరుకోవాలని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజకుమార్ ఐక్యూ ఏసీ సమన్వయకర్త డాక్టర్ రామరాజు ఎన్ఎస్యుఐ సమన్వయకర్త డాక్టర్ సిహెచ్ వెంకటరెడ్డి .డాక్టర్ ఎన్ జ్యోతి . స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నరసింహ రాజు ,కామర్స్ విభాగానికి చెందిన కే నరసింహ , ఇంగ్లీష్ విభాగానికి చెందిన డాక్టర్ రేవతి, ఫిజిక్స్ విభాగానికి చెందిన డాక్టర్ కిరణ్మయి తదితర అధ్యాపకులు బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో విద్య పట్ల ఆసక్తి పోటీ భావన ఉత్తమ ప్రతిభను ప్రోత్సహించే విధంగా విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

# నేదునూరి మాట....

విద్యే అసలైన సంపద
(తెలంగాణ రాష్ట్రంలోవిద్యా
వారోత్సవాల సందర్భంగా
రాసిన కవిత)



విద్య అజ్ఞానాన్ని
పారదోలే ఆయుధం
మనలోని అవివేకాన్ని
తగ్గించి జ్ఞన లోకాన్ని
చూపిస్తుంది
కటిక చీకటిలో
జ్ఞన దీపాన్ని
వెలిగిస్తుంది
పశువును మనిషిగా
మార్చే గొప్ప శక్తి విద్య
బతుకుకు బాసటగా
నిలిచేది విద్య

విద్య సంస్కారానికి మూలం
చదువు అంటే కేవలం
మార్కులు ర్యాంకులు కాదు
ప్రతిభ నైపుణ్యాలను వెలికి
తీసి ప్రగతికి పురోగతికి
పాటుపడే శక్తి నిచ్చేది
సమాజంలో తలెత్తుకొని
తిరిగే సంస్కారం ఇచ్చేది
పోటీ ప్రపంచంలో
విజేతగా నిలిపేది విద్య

విద్యతో వినయం
క్రమశిక్షణ పరిశీలన
పరిశోధన పరికల్పన
పరిష్కార నైపుణ్యత
అలవడుతుంది
ఆత్మవిశ్వాసాన్ని పెంచి
అభివృద్ధకర ఆలోచనలకు
ఆలంభణగా నిలుస్తుంది

అక్షర జ్ఞానం అభివృద్ధికి
ఆయుధం వ్యక్తి వికాసానికి
వేగుచుక్క
కష్టాల్లో ఉన్న వారిని విద్య
కల్పవృక్షంలా కాపాడుతుంది

విద్య ఉపాధికి ఉత్పత్తికి
ఉత్పాదకతకు ఊతంగా
నిలుస్తుంది

విద్య పేదరికాన్ని జయించే
శక్తిని సమకూరుస్తుంది
దొంగలు దోచుకోలేనిది
బంధువులు పంచుకోలేనిది
విద్యా బోధన దానం చేసిన
కొద్ది పెరిగేది విద్య ఒక్కటే
విద్య మానవ వనరుల
ప్రతిభ వికాసానికి పునాది

సర్కారు బడిలో
పిల్లల్ని చదివిద్దాం
సమాజానికి
వెలుగునిద్దాం

విద్యలో తెలంగాణను
అగ్రస్థాయిలో నిలుపుదాం

**నేదునూరి కనకయ్య**
**అధ్యక్షులు తెలంగాణ**
**ఎడ్యుకేషన్ ఫోరం**
**కాలమిస్ట్ రచయిత**
**కరీంనగర్9440245771**

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి: శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి



నల్గొండ, మే 13 (సూర్య సేన ): అభివృద్ధికి పునాది విద్య అని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ టిటిడిసి లో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతినిధులకు విద్యపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.



రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడికి 30 మంది విద్యార్థులు ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం 15 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. గతంలో టీచర్లు గ్రామాల్లోనే ఉండి విద్యార్థులతో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.

ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు.



ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూ

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం గా విద్యా వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.



పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు. జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేట్స్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు, ల్యాబ్స్ ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్నా జ్ఞానేశ్వరి,సర్పంచులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.



# విద్యార్థుల జీవితాలను అనిశ్చితిలోకి నెట్టిన బిజెపి ప్రభుత్వం...



**– విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ ప్రభుత్వ విధానాలు..**

**సూర్యాపేట టౌన్, మే 13 (సూర్య సేన) :** దేశ వ్యాప్తంగా 22 లక్షల మంది విద్యార్థుల జీవితాలను అనిశ్చితిలోకి బిజెపి ప్రభుత్వం నెట్టిందని సూర్యాపేట యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్ అన్నారు.

బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ వద్ద నీట్ పరీక్షల రద్దు, ప్రశ్నా పత్రాల లీకేజీ ఘటనలపై యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ అహ్మద్, భవ్య, రోహిణి సూచనల మేరకు మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు.లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తే చివరికి పరీక్షలను రద్దు చేయడం వారి భవిష్యత్తుతో ఆటలాడటమేనని మండిపడ్డారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పూర్తిగా విఫలమైందన్నారు.కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిన బీజేపీ ప్రభుత్వ విధానాలను యువజన కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, నరేందర్ నాయుడు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బి వినయ్, సుదీర్, వికాస్, అబ్బాస్, శ్రీకాంత్, అఖిల్, నరేష్, శివ, లక్ష్మణ్ ,మహేష్, రఫీ, డి శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కాంట్రాక్టర్లు బిల్లులు రావట్లేదని కలెక్టరేట్ ముందు ధర్నా...



**నల్గొండ టౌన్, మే 13 (సూర్య సేన) :** అమ్మ ఆదర్శ పాఠశాల కాంట్రాక్టర్ల ధర్నా బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద అమ్మ ఆదర్శ పాఠశాల కాంట్రాక్టర్లు తమ యొక్క బిల్లులు రావట్లేదు అని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలలకు తాము చేసిన పనులను పూర్తిచేసి రెండు సంవత్సరాలు అయినను బిల్లులు రాక నానా ఇబ్బందులు పడుతున్నాము మా యొక్క కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చింది ఈ పనుల కోసం ఒక్కొక్కర రెండు లక్షలు నుండి 15 లక్షల వరకు ఖర్చు వచ్చినది కావున వాటికి మేము వడ్డీలు కట్టలేక నానా ఇబ్బందులు పడుతున్నాము కావున మా యొక్క బిల్లులు సకాలంలో విడుదల చేసి మాకు న్యాయం చేయాలలి ని వారు పేర్కొన్నారు ఈ యొక్క కార్యక్రమంలో జి.సుధీర్ రెడ్డి, టి యాదగిరి,ఎండి గౌస్, ప్రసాద్,బసవప్ప, వెంకటరెడ్డి, వెంకన్న, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అర్మడ్ రిజర్వ్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఏ ఆర్ ఎస్ ఐలకు ఆర్ఎస్ఎస్ గా పదోన్నతి ..



**నల్గొండ, మే 13 ( సూర్య సేన) :** నల్లగొండ జిల్లా అర్మడ్ రిజర్వ్ (ఏ ఆర్) విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఆర్ఎస్ఐలు హతిరామ్, వెంకటరాములుకు రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ (ఆర్.ఎస్.ఐ)లుగా పదోన్నతి లభించిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులకు స్టార్‌లను అందజేసి అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో పదోన్నతులు అనేవి కేవలం హోదా పెరుగుదల మాత్రమే కాకుండా బాధ్యతలు కూడా మరింత పెరుగుతాయని పేర్కొన్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ అధికారులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, చట్ట పరిరక్షణలో న్యాయబద్ధంగా, పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. శాఖ ప్రతిష్టను పెంచే విధంగా సేవలు అందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ పదోన్నతి పొందిన అధికారులకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు. పదోన్నతి పొందిన అధికారులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ శాఖకు మంచి పేరు తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్ఐ సంతోష్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంపాదకీయం

గురువారం, మే 14, 2026

# పరస్పర విమర్శలతో ఒరిగేదేమిటి..?

తెలంగాణ రాజకీయాలు గమ్మత్తుగా సాగుతున్నాయి. కెసిఆర్ విమర్శలు, సిఎం రేవంత్ ప్రతి విమర్శలు జుగుప్సాకరంగా ఉన్నాయి. పరస్పర విమర్శలతో ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రెండేళ్లు దాటినా కెసిఆర్, బిఆర్ఎస్ అవినీతి విచారణలు, చర్యల్లో ఒక్క అడుగు కూడా పడలేదు. విచారణల పేరుతో కాలయాపన తప్ప మరోటి కానరావడం లేదు. ఏతావాతా రాజకీయ నాయకుల అవినీతిని పరస్పరం భరించే ఒప్పందాలు జరిగాయా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. మొత్తానికి విభజన తరవాత తెలంగాణ దగా పడ్డదన్నది నిజం. అన్నింటికి మించి తెలంగాణ వ్యవహారాలను ప్రజలనుంచి దూరం చేసి మూడు పార్టీలు ఆటలాడుతు న్నాయి. కాంగ్రెస్ మీద బిఆర్ఎస్, బిఆర్ఎస్ మీద కాంగ్రెస్, ఈ రెండింటిపై బిజెపిలు విమర్శలు చేసుకోవడం పరిపటిగా మారింది. ప్రజలకు మంచి చేద్దామన్న ఆలోచన ఒక్కరికీ లేదు. రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేసి, మళ్లీమళ్లీ అప్పులు చేస్తున్నారు. అవసరం లేని ఖర్చులనే ప్రస్తావిస్తున్నారు. రాజకీయంగా తామే బలంగా ఉండాలని, తామే పాలించాలన్న ఆలోచన తప్ప మరోటి కానరావడం లేదు. కెసిఆర్ హయాంలో జరిగిన అప్పుల గురించి కెసిఆర్ కూడా మాట్లాడడం లేదు. జరిగిన తప్పులు, అప్పులకు ఎవ్వరు కూడా బాధ్యత వహించడం లేదు. ఇదంతా ప్రజల ఖర్మకు వదిలేశారు. ఇకపోతే కెసిఆర్ తనయ ఇప్పుడు స్వతంత్రంగా రాజకీయాలు చేస్తున్నారు. బిఆర్ఎస్ బహిష్కరించాక ఆమెకు ఇప్పుడి ప్పుడే జ్ఞానోదయం అవుతోంది. పదేళ్ల పాలనా కాలంలో తాను నిమిత్త మాత్రురాలినని అంటున్నారు. అన్నింటికి మంచి ఆమె ఎక్కడికి వెళ్లినా సమస్యలు స్వాగతిస్తున్నాయి. ఆమె ఇవన్నీ చూసి ఆశ్చర్యంతో పాటు క్షమాపణలు చెబుతున్నారు. తనతండ్రి పదేళ్ల కాలంలో బంగారు తెలంగాణ అన్నది జరగలేదని, గుర్తిస్తున్నందుకు ప్రజలకు కూడా తెలిసి వస్తోంది. పదేళ్ల పాలనో కెసిఆర్ తెలంగాణను ఆగం చేశారని, దోపిడీ చేశారని, ఎక్కడా అభివృద్ధి జరగలేదని కవిత పర్యటనల ద్వారా నిత్యం తెలుసుకుంటున్నాం. ఆనాడు నాకు ఎలాంటి అధికారం లేదని, ఒక్క టీచర్‌ను కూడాబదిలీ చేయించుకునే అవకాశం రాలేదని వలపోస్తున్నారు. బీఆర్ఎస్ నేతలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో ఆమె ఇప్పుడు ఒక సంచలన నాయకురాలిగా మారారు. అయితే ఆమె ఆరోపణలు, విమర్శలు తండ్రి పార్టీని మరింతగా దెబ్బతీస్తా యన్నది నిజం. అధికార కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారుతాయన్నది కూడా అంతే నిజం. కాళేశ్వరం నుంచి కూకట్‌పల్లి భూకబ్జాల దాకా తీవ్ర ఆరోపణలు చేస్తూ ఆమె ఒక సంచలన నాయకురాలిగా మారి పోయారు. బిఆర్ఎస్‌లో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేల భూదందాలు, అక్రమాలపై విరుచుకు పడుతున్న తీరుతో ఆమె ప్రజల్లో మళ్లీ కొంత సానుభూతిని పొందే ప్రయత్నాల్లో సాగుతున్నారు. అయితే లిక్కర్ స్కామ్‌తో కవిత పొలిటికల్ కెరీర్‌కు కాస్త ఇబ్బంది ఏర్పడింది. అప్పటికే కేసీఆర్ పదేండ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ఇలా ఎవరికి వారు స్వార్థ రాజకీయాలకు తెలంగాణను బలి తీసుకున్నారు. అందుకేనేమో ఇప్పుడు కవిత వ్యాఖ్యలు సంచలనం కలిగిస్తున్నాయి. మొదటి నుంచి కూడా పార్టీలో తనకు ప్రాధాన్యమిచ్చేవారు కాదని కవిత చెపుతోంది. ఎంపీగా ఉన్నపుడు తనను నిజామాబాద్‌కు మాత్రమే పరిమితం చేశారని చెపుతోంది. నేటి కాలంలో వారసత్వాలు లేని రాజకీయాలు నడవడం లేదు. కెసిఆర్ కూడా అందుకు అతీతుడు కాదని నిరూపించుకున్నారు. బీజేపీ, కమ్యూనిస్టులు మాత్రమే ఇందుకు భిన్నంగా ఉంటారు. కిందిస్థాయిలో ఆ పార్టీ నేతల వారసలు కూడా ఇప్పుడిప్పుడు మెల్లగా బయటకు వస్తున్నారు. భారతదేశంలో ఏ పార్టీ వారసత్వ రాజకీయాలకు అతీతం కాదు. కాకపోతే, ఒకే కుటుంబంలో కొడుకు, కూతురు, మేనల్లుడిని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకుని వచ్చారు. తన బందు గణాన్ని కూడా తెచ్చి పెట్టుకున్నారు. తన కులం వారికి అగ్ర తాంబూలంఇచ్చారు. ఎక్కడెక్కడో ఉన్న వారిని ముందువరసలో పెట్టారు. ఇలా మొత్తం ఒకే కులం వారు గత పదేళ్లపాటు డామినేషన్ చేశారు. ఇప్పుడు అదే దెబ్బకొట్టింది. అదే అధికారాన్ని దూరం చేసింది. చివరకు కెసిఆర్‌కు వారసుల నుంచే సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ అడ్డదిడ్డంగా సంపాదించినర సంపదలో వాటా వివాదం కారణంగానే కవితను బయటకు పంపారని అంటున్నారు. సిఎం రేవంత్ రెడ్డి అయితే పదేపదే ఇదే చెబుతున్నారు. గత ఎన్నికల్లో నిజామాబాద్ నుంచి తమ పార్టీవారే తనను కావాలని ఓడించారని ఇప్పుడు కవిత చెపుతోంది. మంచి వక్తగా పేరున్న కవిత బాగా సంపాదించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. తనకేమీ తెలియదని ఇప్పుడు చెబుతున్నా క్షేత్రస్థాయిలో ఆమెను దగ్గరగా చూసిన వారు మాత్రం నిజమేమిటో తెలుసుకోగలరు. లిక్కర్ కేసు ద్వారా ప్రతిష్ట దెబ్బతిన్నదన్నది నిజం. తిరిగి పరువు కాపాడుకోవాలనే ఆరాటం కవితలో బాగా కనిపిస్తోంది.

సూర్యసేన
దినపత్రికలో
అన్ని రకాల ప్రకటనలు
అడ్వర్టైజ్మెంట్స్ మరియు
వార్తల కోసం
సంప్రదించండి: 9951241048

# పిల్లలకు జీవన నైపుణ్యాలను నేర్పించండి

ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాల పరిజ్ఞానంతో మాత్రమే ముందుకు సాగలేరు. జీవితంలో విజయవంతం కావాలంటే జీవన నైపుణ్యాలు ఎంతో కీలకమైనవి. ప్రతి పిల్లవాడిలో అపారమైన ప్రతిభ దాగి ఉంటుంది. సరైన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, జీవన నైపుణ్యాలు అందిస్తే
వారు గొప్ప వ్యక్తులుగా ఎదుగుతారు. విద్య అనేది జీవితాన్ని మార్చే శక్తి" విద్య అనేది కేవలం మార్కులు సాధించడానికి మాత్రమే కాకుండా, వ్యక్తిత్వ వికాసం, సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మరియు మానవీయ విలువలను పెంపొందించేందుకు దోహద పడాలి. నేటి పిల్లలు సాంకేతిక పరిజ్ఞానంలో ముందంజలో ఉన్నప్పటికీ, భావోద్వేగ నియంత్రణ, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సంభాషణా నైపుణ్యాలు, సమయపాలన, సహనం, క్రమశిక్షణ వంటి అంశాల్లో మరింత శిక్షణ అవసరం.

చిన్నప్పటి నుంచే పిల్లలకు జీవన నైపుణ్యాలను నేర్పించడం ద్వారా వారు భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులుగా ఎదుగుతారు.

పిల్లలలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కలిసి పనిచేయాలి . పిల్లలపై అనవసర ఒత్తిడి తీసుకురాకుండా, వారి ఆసక్తులు, ప్రతిభలను గుర్తించి ప్రోత్సహించాలి.

విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు నైతిక విలువలు, సేవాభావం, దేశభక్తి, పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం అత్యంత అవసరం.

సోషల్ మీడియా మరియు మొబైల్ ఫోన్ల అధిక వినియోగం వల్ల పిల్లలు మానవ సంబంధాలకు దూరమవుతున్నారు. వేసవి కాలంలో పిల్లలను క్రీడలు, పుస్తక పఠనం, సృజనాత్మక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల వైపు
మళ్లిస్తే పిల్లలలో వ్యక్తిత్వ వికాసం సాధ్యపడుతుంది.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, కౌన్సెలింగ్ అందించడం ద్వారా వారి భవిష్యత్తును తీర్చిదిద్దవచ్చు.
తల్లిదండ్రులు పిల్లల్ని గమనిస్తూ, వారు విద్యాపరంగా సామాజికపరంగా జీవితంలో ఎదురయ్యే ఒత్తిడులు, వైఫల్యాలను ధైర్యంగా ఎదుర్కొనేలా మానసిక దృఢత్వాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉంది. కమ్యూనికేషన్ స్కిల్స్, టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం వంటి జీవన నైపుణ్యాలు భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పొందడంలో కూడా ఎంతో దోహద పడతాయి.

దీఎ

డాక్టర్ మొహమ్మద్ ఆజమ్ అలీ
అసిస్టెంట్ ప్రొఫెసర్, రాష్ట్రపతి సేవా పురస్కార గ్రహీత



# పుట్టిల్లు మెట్టిల్లు రంగస్థలమే







మే, 13 (సూర్యసేన ప్రతినిధి): కొత్త విద్యలు నేర్చుకుని కోట్లు సంపాదించాలని కోరుకునే కాలమిది. కుల వృత్తి కాకున్నా నాటకం వారి కుటుంబ వృత్తి. బువ్వ పెట్టని నాటకాన్ని వదిలి ఆ కుటుంబం హోటల్ బిజినెస్‌లోకి మారిపోయిం ది. రంగు వెలిసిన నాటకాన్ని వదిలి తలో పని చూసుకుంటే.. ఆమె రంగస్థలాన్ని నమ్ముకుంది. నాటకాన్ని నిలబెట్టాలని ఇంకా ముఖానికి రంగేసుకుంటున్నది. సురభి వారసత్వాన్ని కొనసాగిస్తూ రాణి రుద్రమలా, సారలమ్మలా తెలంగాణ రంగస్థలంపై రణ నినాదం చేస్తున్నది వనారస హారిక! నాటక రంగంలో తనదైన శైలిలో రాణిస్తున్న హారిక అంతరంగం ఆమె మాటల్లోనే.. రంగస్థలం నా పుట్టినిల్లు. సురభి కుటుంబంలో పుట్టాను. మా వాళ్లందరూ రంగస్థల కళాకారులే! మా నాన్న రేకంద మురళీకృష్ణ నటుడు. అంతేకాదు రంగస్థల తెరలపై అద్భుతమైన దృశ్యాలను చిత్రించేవాడు. మేకప్ ఆర్టిస్ట్ కూడా. అమ్మ రమాలక్ష్మి కూడా సురభి కుటుంబంలోనే పుట్టి పెరిగింది. మంచి నటి. ఇద్దరు నటుల గారాల పట్టిగా పెరుగుతూనే రంగస్థలంపైకి వచ్చాను. నాకు మూడేండ్లు ఉన్నప్పుడే బాల నాగమ్మ నాటకంలో చిన్నారి నాగమ్మగా నటించాను. ఆ సంగతి మా అమ్మ చెబితే తెలిసింది. చిన్నతనంలోనే చాలా నాటకాల్లో వేషాలు వేశానట. ఆ సంగతులు నాకు మాత్రం లీలగా గుర్తున్నాయంతే! అమ్మకు నేనే చెలికత్తె!: చిన్న వయసులో డైలాగులు కంఠస్థం చేయడం కష్టంగా ఉండేది. 'మనకు చదువు, నాటకం.. రెండూ అవసరం' అని మావాళ్లు చెప్పేవాళ్లు. పిల్లలందరిలా చదువుకుంటూ నాటకాలు వేసేదాన్ని. హైదరాబాద్ (వనస్థలిపురం)లో వినాయక నాట్యమండలి పేరుతో మా వాళ్లు నాటకాలు వేసేవాళ్లు. అమ్మకు రంగస్థల నటిగా మంచి పేరుంది. వేరే నాటక సంస్థలు కూడా అవకాశాలు ఇచ్చేవి. ఓసారి అమ్మ 'ప్రహ్లాద' నృత్య రూపక ప్రదర్శన కోసం నన్నూ తీసుకెళ్లింది. అమ్మ రంభగా, నేను ఊర్వశిగా నృత్యం చేశాం. అప్పటికి నా పదో తరగతి పూర్తయింది. ఆ నృత్యరూపకం ప్రదర్శనతో రమాలక్ష్మి కూతురు డ్యాన్స్ బాగా వేస్తుందనే పేరొచ్చింది. ఈ విషయం విని.. మిర్యాలగూడలోని నాటక సమాజంలో నటించేందుకు డైరెక్టర్ రామచందర్ రావు గారు అవకాశం ఇచ్చారు. అలా 'ఉషా పరిణయం'లో అమ్మ ఉష పాత్ర పోషిస్తే నేను తనకు చెలికత్తెగా నటించాను. మా పెద్దనాన్న సురభి కొండలరావు గారు చిన్నప్పుడే నాకు సంగీతం, తాళ జ్ఞానం నేర్పించారు. వాయిస్ పెద్దగా రావడా నికి కారణం ఆయనే. మా అమ్మ శాస్త్రీయ నృత్యం నేర్చుకోలేదు. రంగస్థలానికి కావల్సిన మేరకు నేర్చుకుంది. తన దగ్గరే నేను డ్యాన్స్ నేర్చుకున్నా. పాత్ర పోషణ, డైలాగ్ డిక్షన్ అన్నీ అమ్మే చెప్పింది. మా ఆయనే నా హీరో: మా బంధువులబ్బాయి (సురభి ఫ్యామిలీ లోని) కార్తీక్‌తో నాకు పెండ్లి జరిగింది. మా అత్తగారి కుటుంబ నేపథ్యం కూడా రంగస్థలమే. కార్తీక్, నేను చిన్నప్పుడు కలిసి నాటకాలు వేసేవాళ్లం. ఆయన హీరో అయితే, నేను హీరోయిన్ అన్నమాట. పాతాళ భైరవిలో నేను ఇందుమతినైతే.. మా ఆయన తోట రాముడు. శ్రీనివాస కల్యాణం, ఘంటసాల, కత్తి కాంతారావు, ఎంఎస్ సుబ్బలక్ష్మి నాటకాల్లోనూ మేమిద్దరం జోడీగా నాయకానాయికలుగా నటించాం, మెప్పించాం. అలా నా పుట్టినిల్లు, మెట్టినిల్లు రెండూ రంగస్థలమే అయింది. పెండ్లి తర్వాత మా పెద్దనాన్న వాళ్లు నడిపే 'సాయి సంతోషి నాట్య మండలి'లో నాటకాలు వేశాం. పిల్లలు కలిగిన తర్వాత నాలుగేండ్లపాటు రంగస్థలానికి దూరంగా ఉన్నాను. బతుకు మారలే: కడుపునిండని కాలంలో మా వాళ్లు ముఖానికి రంగు వేసుకోవడం మానేశారు. రంగస్థలాన్ని వీడి హోటల్ రంగంలోకి మారిపోయాం. తిరుపతిలో హోటల్ పెట్టాం. కార్యస్థలం మారినా బతుకు మారలేదు. ఆ హోటల్ పెద్దగా నడవలేదు. అక్కడి నుంచి పెద్ద పెండ్యాలకు వచ్చాం. అక్కడా పెద్దగా నడవలేదు. పల్లగుట్టకు వెళ్లాం. అక్కడా అంతే. ఈ హోటల్ అందరి ఆకలి తీర్చడమే కానీ, మా ఆకలి తీర్చదని గుర్తించడానికి చాలాకాలమే పట్టింది. తరాలుగా వచ్చిన వృత్తి అన్నం పెట్టలేదు. కొత్త ఆశలతో పెట్టుకున్న వృత్తీ మా కడుపు నింపలేదు. దాంతో ఆ హోటల్ మూసేశాం.

ఆ తృప్తి చాలు: మా మామగారు చనిపోయారు. మా ఆయన బతుకుదెరువు కోసం కంప్యూటర్ నేర్చుకున్నారు. డిజైనర్‌గా కొత్త కెరీర్ మొదలుపెట్టారు. ఆయన ఇల్లు నడుపుతున్నారు. ఆర్థిక పరిస్థితుల వల్ల ఆయన నటనకు పూర్తిగా దూరమయ్యారు. నాకు నటనంటే ఇష్టం. ఖాళీగా ఉండటం ఎందుకని మళ్లీ నాటకాల్లోకి వచ్చాను. ఖమ్మం, మిర్యాలగూడ, జడ్చర్ల, కర్నూలు, హైదరాబాద్‌లోని నాటక పరిషత్‌లు ప్రదర్శనకు పిలుస్తుంటాయి. వచ్చిన అవకాశాల్ని వదలుకోకుండా నటిస్తున్నాను. ఇందులో పెద్దగా ఆదాయం లేదు. కళాకారులకు ఆదాయం కన్నా.. ప్రేక్షకులను మెప్పించేలా పాత్ర పోషించామన్న తృప్తే ఎక్కువ విలువైనది.

# సం'పన్నుల' లేఖ



మే, 13 (సూర్యసేన ప్రతినిధి): పెరుగుతున్న ఆర్థిక అసమానతల నేపథ్యంలో తమపై సంపద పన్ను మరింత విధించాలని కోరుతూ ప్రపంచ శత కోటీశ్వర్లు వివిధ దేశాల నేతలకు లేఖ రాయటం ఆసక్తికరమైన విషయం. దావోస్‌లో జరుగుతు న్న ప్రపంచ ఆర్థిక సదస్సులో ఈ లేఖను విడుదల చేయడం, దీనిపై 24 దేశాలకు చెందిన 400 మంది సంతకాలు పెట్టటం– పెట్టుబడి దారీ వ్యవస్థ వైఫల్యానికీ, అది అంతరాలను పెంచుతుందనే ఒప్పుకోలు కూ సంకేతం. దోపిడీకి కూడా మానవీయ ముఖం తగిలిస్తేనే అది ఎంతోకొంత కాలం మనగలుగుతుందీ అన్న ముందస్తు జాగ్రత్తకు ఇదొక నిదర్శనం. సోవియట్ రష్యా కుప్పకూలిపోయాక – పెట్టుబడిదారీ వ్యవస్థకు ఎదురే లేదని, అది తప్ప ప్రపంచ ప్రగతికి ఇంకే మార్గం లేదని నయా ఉదారవాదులు చేసిన వీరంగం ఇంతా అంతా కాదు. అయితే, ఆ ఊకదంపుడు వాదం నిజం కాదని రుజువవటానికి ఎంతో కాలం పట్టలేదు. గత ముప్పరు ఏళ్ల నుంచి ఎప్పటికప్పుడు పెట్టుబడి వైఫల్యం, ఉదార ఆర్థిక విధానాల డొల్లతనమూ రుజువవుతూనే ఉన్నాయి. ఒకపక్క భవంతులు ఆకాశాన్ని తాకుతున్నా, ఉత్పత్తులు గుట్టలుగా పేరుకుపోతున్నా, వ్యక్తిగత రుణాలూ, ఇఎంఐలతో ఊతంగా నిలిచామని అనుకున్నా– అవన్నీ అంతరాలను మరింత పెంచాయి తప్ప ప్రజల వాస్తవ అభివృద్ధికి తోడ్పడలేకపోతున్నాయి. విద్య, వైద్యం, ఇల్లు వంటి ప్రాథమిక అవసరాలను నెరవేర్చుకోవటానికే ప్రపంచ ప్రజానీకం నానా తంటాలూ పడాల్సి వస్తోంది. పెట్టుబడిదారీ వ్యవస్థ వెయ్యి పడగలెత్తి, అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడిగా స్వైరవిహారం చేస్తోంది. ఫలితంగా ప్రపంచంలోని 99 శాతం మంది కనీసావసరాల కోసం విలవిల్లాడుతుంటే – ఒక శాతంగా ఉన్న సంపన్నులు క్షణక్షణానికీ శత సహస్ర కోటీశ్వరులుగా పడగలెత్తుతున్నారు. గతేడాది నవంబర్లో జి20 దేశాల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా విడుదల చేసిన నివేదిక పెరుగుతున్న అంతరాల గురించి ఉద్ఘోషించింది. 90 శాతం మంది జనాభా నివసిస్తున్న 83 దేశాల్లో ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరిగాయని వెల్లడించింది. "గడిచిన ఇరవై ఏళ్లలో అనేక దేశాలు ప్రజావసరాలను కోల్పోవడమే కాక, తీవ్రమైన అప్పుల్లో కూరుకుపోయాయి. ఆ దేశాల మొత్తం సంపద 1980 నాటికి 40 ట్రిలియన్ డాలర్లు కాగా, 2024 నాటికి దాని విలువ 50 ట్రిలియన్ డాలర్లు మాత్రమే! అదే కాలంలో ప్రయివేటు సంపద 80 ట్రిలియన్ డాలర్ల నుంచి 500 ట్రిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ దేశాలన్నింటా పెట్టుబడిదారులు సహస్ర కోటీశ్వరులుగా అవతరించారు." అని లెక్కలతో సహా వక్కాణించింది. దేశ ఉమ్మడి వనరుల మీద కోట్లాదిమంది శ్రమతో సృష్టించిన సంపద కొందరి దగ్గరే పోగుపడింది. దీంతో, పెట్టుబడిదారీ వ్యవస్థ వేళ్లూనుకున్న అన్ని దేశాల్లోనూ ఆర్థిక సంక్షోభం ముదురుపాకాన పడుతోంది. నిరుద్యోగం, ఆదాయ క్షీణత అంతకంతకు ఆందోళనకరంగా పెరుగుతున్నాయి. మనదేశంలోనూ ఆర్థిక వ్యత్యాసాలు తీవ్రంగా పెరిగిన వైనాన్ని అనేక నివేదికలు తేటతెల్లం చేశాయి. దేశంలోని 40 శాతం సంపద ఒక శాతంగా ఉన్న అంబానీ, అదాని వంటి కుబేరుల వద్ద పోగుపడింది. గత పాతికేళ్లలో దేశంలో సృష్టించిన సంపదలోని 62 శాతం వారి వద్దకే చేరింది. అట్టడుగున ఉన్న 50 శాతం సామాన్య ప్రజలతో పోలిస్తే– వారి సంపద ఆరున్నర రెట్లు ఎగబాకింది. మోడీ ప్రభుత్వం తలసరి ఆదాయ లెక్కలతోనూ, జిడిపి గణాంకాలతోనూ బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నా– వాస్తవ పరిస్థితి ఏమిటో ప్రజల జీవన సరళిలో కళ్లకు కడుతోంది. ఆర్థిక అంతరాలు తీవ్రంగా పెరిగినప్పుడు, వాటి కష్టనష్టాలు జీవితంలో ప్రతిఫలిస్తున్నప్పుడు ప్రజలు చూస్తూ ఊరుకోరు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో ఇప్పటికే ఆందోళనలు తీవ్రతరమవుతున్నాయి. వాటి నుంచి దారి మళ్లించటానికి పాలకులు మతోన్మాదం, జాత్యోన్మాదం, ఉద్వేగాలూ, ఉద్రేకాలూ తాత్కాలికంగా ప్రజలను మభ్యపెట్టినా ఎల్లకాలమూ అది సాగదు. ఆ సాగని రోజు సంభవించినప్పుడు ఉత్పన్నమయ్యే పరిణామాలు ఎలా ఉంటాయో పెట్టుబడిదారులకు తెలుసు.

# జిల్లాలో టీయూడబ్ల్యూజే-ఐజేయూ జోరుగా సభ్యత్వ నమోదు...

**– టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముమ్మరంగా కొనసాగుతున్న సభ్యత్వాలు**
**– టి యు డబ్ల్యూ జే (ఐజేయు)జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు**



**సూర్యాపేట టౌన్, మే 13 (సూర్య సేన) :** జిల్లా వ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ – ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ుఖఔజీ–×జీఖ) సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా కొనసాగుతోందని టీయూడబ్ల్యూజే (ఐజేయు) సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 23 మండలాల్లో గత వారం రోజులుగా జర్నలిస్టులను భాగస్వాములను చేస్తూ యూనియన్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారనీ, ఇందులో భాగంగా బుధవారం అరవపల్లి, నాగారం మండల కేంద్రాలు, తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో పలువురు జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఐజేయు
జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జిల్లా నాయకులు షేక్ రషీద్ ఖాన్, పులుసు నాగరాజు గౌడ్ సభ్యత్వ నమోదు కోసం జిల్లా వ్యాప్తంగా పర్యటించడం జరుగుతుందన్నారు.
గత 10 ఏళ్లుగా ప్రతిపక్ష పాత్ర పోషించిన యూనియన్ ప్రస్తుతం అధికారిక గుర్తింపుతో జర్నలిస్టుల సమస్యలపై యూనియన్ నిరంతరం పోరాడుతూ వారి సంక్షేమం, అభివృద్ధి కోసం కృషి చేస్తుందని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో మెజారిటీ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మన యూనియన్‌కు చెందినవారే ఉన్నారని వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియోగ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లతో సహా అన్ని విభాగాలలో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూడటం తమ లక్ష్యమన్నారు. అదేవిధంగా జిల్లాలో ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల వివరాలతో మండలాల వారీగా జాబితా సిద్ధం చేసి మంత్రులు, జిల్లా అధికారులకు అందజేసి సమస్య పరిష్కారానికి యూనియన్ సత్వర చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు గడువు ఉందని, ఇంకా సభ్యత్వం తీసుకోని జర్నలిస్టులు వెంటనే నమోదు చేసుకోవాలని యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన వెంకటేశ్వర్లు, వడ్లకొండ గంగాధర్, చింతలపాటి సుధాకర్, కే వెంకన్న, రహీం, రాములు నాయక్, చాంద్ పాషా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ సందర్బంగా భద్రతా ఏర్పాట్లపై డిజిపి సి.వి ఆనంద్ ఐపిఎస్ వీడియో కాన్ఫిరెన్స్...



**– జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫిరెన్స్ కార్యక్రమానికి హాజరైన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్, పోలీసు అధికారులు.**

**సూర్యాపేట, మే 13 (సూర్య సేన) :** బక్రీద్ పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలు, కమిషనరేట్ల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాల పరిధిలో తీసుకోవాల్సిన చర్యల గురించి సలహాలు, సూచనలు అందించారు, రాష్ట్ర సరిహద్దులు, చెక్‌పోస్టులు, ప్రధాన రహదారులు, పశువుల రవాణా ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలతో 24 గంటల నిఘా కొనసాగించాలని సూచించారు. పశువుల రవాణాకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తున్నాం అన్నారు.
అలాగే గోవుల రవాణా పేరుతో కొందరు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడం, అల్లర్లు సృష్టించే ప్రయత్నాలు చేసినా ఉపేక్షించబోమన్నారు. చట్టాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా పోలీసు శాఖదేనని స్పష్టం చేశారు.సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు, తప్పుడు ప్రచారాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి పోస్టులు పెట్టే వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ ఆదేశించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, మార్కెట్లు, రద్దీ ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా పోలీసు కార్యాలయం నుండి హాజరై జిల్లాలో తీసుకుంటున్న చర్యల గురించి ఎస్పి నరసింహ ఐపిఎస్ వివరించారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగినది, గోవుల అక్రమ రవాణా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం, జిల్లా వ్యాప్తంగా అంతరాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దుల్లో 8 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి 24 గంటలు తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపినారు. జిల్లా అంతటా మత పెద్దలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పండుగ ప్రశాంత వాతావరణంలో అందరూ కలిసి మెలిసి ఉత్సవం జరుపుకునేలా అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఎస్పి జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడి అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించి మసీదులు, ప్రధాన కూడళ్ల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గోవుల అక్రమ రవాణాపై కఠిన నిఘా కొనసాగించాలని, చెక్‌పోస్టుల్లో వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.ప్రజలు పరస్పర సామరస్యంతో, సోదరభావంతో బక్రీద్ పండుగను జరుపుకోవాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో డియస్పిలు ప్రసన్న కుమార్, శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పీ రవి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, జిల్లా పశు సంవర్ధక అధికారులు, వ్యసాయ మార్కెట్ అధికారులు, ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, సిబ్బంది హాజరైనారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా పోతుగంటి వెంకటేశ్వర్లు.....

**– ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలి**
**– తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి**



**సూర్యాపేట కల్చరల్, మే 13 (సూర్య సేన) :** ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అభివృద్ధి నూతన కమిటీ పటేల్ రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్గా పోతుగంటి వెంకటేశ్వర్లు మరియు నూతన కమిటీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో నూతన కమిటీ సభ్యులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఆలయాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. పదవులను న్యాయబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు.
అనంతరం నూతన కమిటీ సభ్యులకు పటేల్ రమేష్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, దండ అరవింద్ రెడ్డి, ధరవత్ ధర్మ నాయక్,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు దేవరశెట్టి రవిశంకర్, అప్పల చార్యులు, పోతుగంటి వెంకటేశ్వర్లు, నకిరేకంటి భరత్ కుమార్, మనసాని నాగేశ్వరరావు, భారతి, చీదెళ్ల పర్వతాలు, చల్ల పాండయ్య, భువనగిరి వెంకన్న, మర్ల కరుణాకర్ రెడ్డి, లక్ష్మీకాంతు, పిల్లల భవాని, గుండె కృష్ణ, తెడ్ల పల్లవి, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉమ్మడి జిల్లా ధాన్యం సేకరణ సమీక్షకు హాజరు కానున్న నలుగురు రాష్ట్ర మంత్రులు- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ టౌన్, మే 13 (సూర్య సేన) :** రబీ ధాన్యం సేకరణ లో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడంతోపాటు, ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ పై సమీక్షించేందుకు గాను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి , జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రులు (గురువారం) ఉదయం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10 గంటల 40 నిమిషాలకు నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం చేరుకుంటారని, అనంతరం 10 గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు



ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ, నిర్వహణపై ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, ధాన్యం సేకరణకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# గీతన్న కుటుంబానికి కానా సంస్థ ఆర్థిక సహకారం



– కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరిక(ఖూచీూ) వారి సహకారంతో తాడిచెట్టు పైనుండి పడి చనిపోయిన పోల గాని శ్రీనివాస్ గౌడ్ కు ఆర్థిక సహాయం

సూర్యపేట రూరల్, మే 13 (సూర్య సేన): సూర్యాపేట రూరల్ మండలం కాసరబాద గ్రామ కల్లు గీత సొసైటీ సభ్యులు పోలగాని శ్రీనివాస్ గౌడ్ వృత్తిలో భాగంగా మే 3 తారీఖున తాటి చెట్టు పై నుండి ప్రమాదవశాత్తు కింద పడి మరణించడం జరిగింది . ఈ విషయం పై కల్లుగీత కార్మిక సంఘం వారు , రేగులగడ్డ సత్యనారాయణ గారు , కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా(ఖూచీూ) వారికి చెప్పడంతో ,వారు వెంటనే స్పందించి, కానా స్థానిక ప్రతినిధులు బాల్నే రామచంద్రుడు, నాతి గణేష్ ద్వారా పోల గాని శ్రీనివాస్ గౌడ్ భార్య వసంతకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. బుధవారం కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట మండల, జిల్లా కమిటీల ఆధ్వర్యంలో 20వేల రూపాయలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సంఘం జిల్లాఅధ్యక్షులు వెలుగురి గోవిందు మాట్లాడుతూ తాడి చెట్టు పైనుండి పడిన బాధిత కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (ఖానా)వారు సహకారాన్ని అందించడం అభినందనీయం అని అన్నారు. అలాగే కేజీ కేఎస్ అధ్యరాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి రమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు ,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు కి ధన్యవాదాలు తెలుపుతూ,ఈ సహకారంతో బాధిత కుటుంబం ధైర్యంగా ఉండాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గుణగంటి కృష్ణ, ఉయ్యాల నగేష్ స్థానికసొసైటీ అధ్యక్షులు రాచకొండ నాగరాజు, బొమ్మ కంటి లింగయ్య, కోల్లు వెంకట్ రాములు, బంటు వెంకన్న, తాటికంటి జానయ్య, కోల వెంకన్న, మాచర్ల వెంకన్న, పోల గాని చిన్న గురవయ్య, పోలగాని వేణు, దుండిగల సైదులు,సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా అవగాహన భరోసా

మోతే, మే 13 (సూర్య సేన): ఉర్లుగొండ గ్రామంలో మోతే పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు నిర్వహించిన పోలీసు ప్రజా భరోసా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి రామకృష్ణ రెడ్డి, మోతే ూ× అజయ్ కుమార్ పోలీసు సిబ్బంది హాజరై మాట్లాడారు సామాజిక అంశాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమం నందు ప్రజలకు చట్టాల అమలు, జైలు శిక్షలు, వ్యక్తుల సత్ప్రవర్తన అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా మునగాల కి ఐ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో జిల్లా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న ప్రజా భరోసా కార్యక్రమాల సందర్భంగా ఈరోజు ఈ గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి వచ్చామని, రోడ్డు భద్రత గురించి
అవగాహన కల్పిస్తూ, ప్రజలందరూ కలిసి మెలిసి ఉండాలని, క్షణికావేశంతో స్వార్థంతో అత్యాశతో ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని నేరాలకు పాల్పడవద్దని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామంలో నిఘా ఉంచాం అన్నారు. గ్రామం శాంతియుతంగా ఉంటే గ్రామ అభివృద్ధి జరుగుతుందని యువత భవిష్యత్తులో సన్మార్గంలో నడుస్తారని అన్నారు. సైబర్ మోసాలు రోడ్డు



ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. మహిళలను గౌరవించాలని మహిళల పట్ల దాడులకు పాల్పడకూడదని కోరారు. నేరాలకు పాల్పడం వల్ల జీవితం జైలు పాలవుతుందని చట్టాలు బలోపేతంగా ఉన్నాయని ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్లస్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలి





**–ఐఅండ్ పీఆర్ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి**
**–సొసైటీలన్నీ సమిష్టిగా సహకరిచాలి**
**–మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి**

**హైదరాబాద్, మే 13 (సూర్య సేన) :** ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రారంభమైన జర్నలిస్టుల ఇళ్ళస్థలాల ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ ముకుంద రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాద్ లోని మీడియా అకాడమీలో జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం చొరవ చూపుతోందని అన్నారు. మీడియా అకాడమీ ఛైర్మెన్ కె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఈనెల 21న జరుగనున్న కేబినెట్ సమావేశం నాటికి హైదరాబాద్ లో ఉన్న అన్ని సొసైటీల పూర్తి వివరాలను, జర్నలిస్టుల సంఖ్యతో కూడిన నివేదికను తయారు చేయాలని అన్నారు. ఇందుకు అన్ని సొసైటీలు సమిష్టిగా సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన జర్నలిస్టులను మాత్రమే జాబితాలో చేర్చాలని ఆయన సొసైటీల ప్రతినిధులను కోరారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఈ సొసైటీని కూడా పరిగణలోకి తీసుకొని జేఏసీలో చేర్చారు. అదేవిధంగా మహాత్మగాంధీ జర్నలిస్ట్స్ సొసైటీని కూడా చేర్చారు. ఈ సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు మామిడి సోమయ్య, బొల్లం శ్రీనివాస్ లు తమ సొసైటీ సభ్యుల జాబితా ను సమర్పించారు. ఈ సమావేశంలో ఐఅండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ డీఎస్ జగన్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ, వివిధ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 21న ప్రజానాట్యమండలి జిల్లా మహాసభలు



**నేరేడుచర్ల ప్రతినిధి, మే 13 (సూర్య సేన) :** తెలంగాణ ప్రజానాట్యమండలి సూర్యాపేట జిల్లా నాలుగో మహాసభలను ఈ నెల 21న నేరేడుచర్లలో నిర్వహించనున్నట్లు బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలిపారు. బుధవారం నేరేడుచర్లలోని సీపీఐ కార్యాలయం ప్రజాభవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా కళలు సామాజిక చైతన్యానికి మార్గదర్శకాలని, సమాజ మార్పుకు కళ ఒక ఆయుధంలా పనిచేస్తుందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి తెలంగాణ సాయుధ పోరాటం, ప్రత్యేక తెలంగాణ ఉద్యమం వరకు కళాకారులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ప్రజానాట్యమండలి కళ ప్రజల కోసమే పనిచేస్తూ ఎన్నో కళాకారులను తీర్చిదిద్దిందని చెప్పారు. మహాసభలకు జిల్లా నలుమూలల నుంచి కళాకారులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్దె శ్రీనివాస్, సూర్యాపేట జిల్లా సీపీఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు. సమావేశంలో కత్తి శ్రీనివాసరెడ్డి, చిలకరాజు శ్రీను, కొమర్రాజు వెంకట్, పరికె భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బహుళ ఏకాదశి సందర్భంగా సహస్రనామ ఫలపుష్పార్చన



హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 13 (సూర్య సేన): హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలోని శ్రీ ఆది వరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి దేవస్థానంలో బహుళ ఏకాదశి సందర్భంగా బుధవారం సహస్రనామ ఫలపుష్పార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హుజూర్‌నగర్‌కు చెందిన మీనాక్షి హోటల్ వాస్తవ్యులు వెంకటేశ్వర్లు--రమాదేవి దంపతులు నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా 60 మందికి అన్నదానాన్ని కూడా చేపట్టారు. గోత్రనామార్చన కార్యక్రమంలో మంచాల లక్ష్మయ్య--సరస్వతి దంపతులు, శ్రీధర్--కవిత దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ యరగాని భిక్షం గౌడ్, ధర్మకర్తలు యరగాని సతీష్, బోయిన గంగయ్య, గూడెపు నాగలింగం, అద్దంకి సంధ్య, పిట్టల గురవయ్య, కస్తల శంకర్ పాల్గొన్నారు. అర్చకులు హరీష్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా, వెంకటేశ్వర్లు, గురవయ్య, నరేష్, సత్యనారాయణ, లక్ష్మి, సముద్ర, ప్రసన్న, మణెమ్మ, కావ్య, ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్, వై రమేష్, వై ఉపేందర్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వైభవంగా జరిగిన శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవం...

– దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ నల్లదిగా శ్రీనివాసచార్యులు

**రంగారెడ్డి, మే 13 (సూర్య సేన) :** సంతోష్ నగర్ శ్రీ శ్రీ శ్రీ పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మహేశ్వరం నియోజకవర్గం, శంషాబాద్ సర్కిల్ మీర్ పేట వాస్తవ్యులు కపిల కుమార్ ఆచార్యులు, గౌతమి శ్రీ హరేంద్రిబాబు పద్మ దంపతులు కలిసి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని, బుధవారం వ్యవస్థాపక ధర్మకర్త పి. నర్సింగ్ రావు నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు వైభవంగా జరిగింది భక్తులంతా అధిక సంఖ్యలో పాల్గొని శ్రీవారి కృపకు పాత్రులు అయ్యారని సంతోష్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు డాక్టర్ నల్లదిగా శ్రీనివాసాచార్యులు తెలిపారు.



# సీటీలో రోడ్ల విస్తరణ



హైదరాబాద్ మే, 13 (సూర్యసేన ప్రతినిధి): హైదరాబాద్ వాసులకు హెచ్ఎండీఏ తీపి కబురు చెప్పింది. నగరం నుంచి ఓఆర్ఆర్ వరకు ట్రాఫిక్ లేని ప్రయాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. కొత్తగా ఎలివేటెడ్ కారిడార్లతో పాటు.. కొన్ని జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుట్టింది. వ ఇప్పటికే చాలా వరకు ప్రాజెక్టులో మొదలు కాగా.. మరికొన్నింటికి టెండర్లను ఆహ్వానించింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో భూ స్థాయిలో 4 లైన్ల రోడ్డును.. దాంతో పాటే 6 లైన్ల రోడ్డుతో రెండు భాగాలుగా అనుసం ధానం చేసే ప్రణాళికలను హెచ్ఎండీఏ చేపట్టింది. హైదరాబాద్ మహానగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం భారీ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా నగరం మధ్యలో నుంచి ప్రయాణ సమయాన్ని తగ్గించేలా 6 లైన్ల రహదారుల నిర్మాణం.. ప్రస్తుతం ఉన్న 3 లైన్ల రోడ్లను 4 లైన్లుగా మార్చే పనులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐటీ కారిడార్లో అత్యంత రద్దీగా ఉండే నానక్‌రాంగూడ నుండి గచ్చిబౌలి వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఇక్కడ సర్వీసు రోడ్డు కాకుండా ప్రధాన మార్గం మూడు వరుసలుగా ఉంది. గచ్చిబౌలి జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ల కారణంగా వాహనాల రాకపోకలు పెరిగి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ రహదారిని 4 లైన్ల మార్గంగా మార్చనున్నారు. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 26.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఈ విస్తరణతో అవుటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం ప్రయాణికులకు సులభతరం కానుంది. కోకాపేట, మణికొండ, పుప్పాలగూడ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఎంజీఐటీ నుండి మణికొండ వరకు కొత్త రహదారిని నిర్మించనున్నారు. సుమారు 3.57 కిలోమీటర్ల పొడవునా నిర్మించే ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో 6 లైన్ల రహదారిగా తీర్చిదిద్దనున్నారు. రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టులో రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు, వరద నీటి కాలువలు, ఆధునిక ల్యాండ్‌స్కేపింగ్‌ను ఏర్పాటు చేస్తారు.

ఇది పూర్తయితే గండిపేట పరిసర ప్రాంతాల నుండి నగరంలోకి వచ్చే వాహనదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది. బంజారాహిల్స్ ఐసీసీసీ టవర్ నుండి శిల్పా లేఅవుట్ వరకు ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ నగర రవాణా వ్యవస్థలో కీలక మలుపు కానుంది. రూ. 1,656 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ కారిడార్ ద్వారా బంజారాహిల్స్ నుండి గచ్చిబౌలి వరకు ఎక్కడా సిగ్నల్స్ లేకుండా ప్రయాణించవచ్చు.

# బడిబాటను జూన్‌లో నిర్వహించాలి



హుజూర్‌నగర్ ప్రతినిధి, మే 13 (సూర్య సేన): జనగణన హౌస్‌లిస్టింగ్ విధుల్లో ఉపాధ్యాయులు తలమునకలై ఉన్న సమయంలో మే 14 నుంచి జూన్ 19 వరకు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం సరికాదని ఎస్‌టీయూ హుజూర్‌నగర్ మండల అధ్యక్షుడు కర్నె వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చేపూరి నరసింహారావు పేర్కొన్నారు. బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు ఒకేసారి రెండు రకాల విధులను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మే నెలలో మండుటెండలు తీవ్రంగా ఉన్న పరిస్థితుల్లో ఇప్పటికే జనగణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై అదనపు భారం మోపడం తగదన్నారు. బడిబాట కార్యక్రమాన్ని జూన్ నెలకు వాయిదా వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి ఏడాది బడిబాట కార్యక్రమం జూన్‌లో నిర్వహించడం ఆనవాయితీ అని తెలిపారు. జనగణన విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులపై ప్రభుత్వం ఒత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు.

# గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రవేశాలు ప్రారంభం



**గరిడేపల్లి ప్రతినిధి, మే 13 (సూర్య సేన) :** పి.ఎం.శ్రీ గడ్డిపల్లి మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ బుధవారం నుంచి ప్రారంభమైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జె. ప్రసన్నకుమారి తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. కళాశాలలో మొత్తం నాలుగు గ్రూపుల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపీసీ–40, బైపీసీ–40, సీఈసీ–40, ఏసీఈ–40 చొప్పున మొత్తం 160 సీట్లు అందుబాటులో ఉన్నాయని వివరించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులందరూ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు హాస్టల్ వసతి సౌకర్యం కూడా కల్పించబడుతుందని తెలిపారు. దరఖాస్తుల కోసం తెలంగాణ మోడల్ స్కూల్స్ అధికారిక వెబ్‌సైట్( httpsÑ// tgms.telangana.gov.in) ను సందర్శించాలని సూచించారు.

# మావోయిస్టుల లొంగుబాటు..

**కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలనే ఈ నిర్ణయం!**

**లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాస పథకం..**



గోదావరిఖని **మే, 13 (సూర్యసేన ప్రతినిధి):** లొంగిపోయిన మావోయిస్టుకు పునరావాస పథకం.. నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన ఎనిమిది మంది మిలీషియా, కొరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ సభ్యులు రామగుండం కమిషనరేట్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. శనివా రం కమిషనరేట్ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని లొంగిపోయారని వెల్లడించారు. తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకున్నా మన్నారు. మిలీషియా, కొరియర్, సాంస్కృతిక విభాగం, లోకల్ కమిటీ మావోయిస్టులని తెలిపారు. వీరు ప్రధానంగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించారన్నారు. ధర్మాజీ శ్రీకాంత్, పొడియం కాములు, ముడియం జోగ, కుంజం లక్కె (క్ష్మ), మోదం భీమ, కుంజం ఉంగా, ముడికం సుక్రం, ముడియం మంగు లొంగిపోయారు.

తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలి..: శ్రీకాంత్ ఒక్కడే తెలంగాణకి చెందినవాడు, మిగిలిన వాళ్ళందరూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం, బీజాపూర్ జిల్లా, గంపుర్ గ్రామం, గాంగేలురు పోలీస్ స్టేషన్ పరిధికి చెందినవారని తెలిపారు. తెలంగాణ మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి రావాలని, తెలంగాణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. అజ్ఞాత మావోయిస్టులు వారి గ్రామాలకు తిరిగి వచ్చినట్లయితే, తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టులకు ఇచ్చే పునరావాస పథకాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తామన్నారు. స్వతంత్రంగా జీవించే విధంగా ప్రభుత్వం వారికి అన్నీవిధాల తోడ్పాటును అందిస్తుందని, మావోయిస్టు పార్టీలోకి రిక్రూట్మెంట్ పూర్తిగా తగ్గిపోయిందన్నారు. అజ్ఞాతంలో ఉన్న అదిలాబాద్, కరీంనగర్ జిల్లా మావోయిస్టులు గ్రామాలకు తిరిగి రావాలని కోరుతున్నాం. ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్స్పెక్టర్లు రాజేంద్ర ప్రసాద్, భీమేష్, ఆర్ ఐ శేఖర్, ఆర్ ఎస్ ఐ లు వెంకట్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## బాలికల అభ్యున్నతికి కృషి చేయాలి : కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ : బాలికల పట్ల వివక్షతను ప్రదర్శించకుండా వారి అభ్యున్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిజామాబాద్ నగరంలో చేపట్టిన ర్యాలీని కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పాత కలెక్టరేట్ గ్రౌండ్ నుండి ప్రధాన వీధుల మీదుగా న్యూ అంబేద్కర్ భవన్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. బేటీ బచావో – బేటీ పడావో, బాలికలను రక్షిద్దాం అని నినాదాలు చేస్తూ విద్యార్థినులు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ రసూల్ బీ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పవన్ కుమార్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి -- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్





– ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎస్.పి. నరసింహ తో కలసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**సూర్యాపేట, మే 13 (సూర్య సేన) :** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.

బుధవారం ఆయన రామకోటి తండ, చివ్వెంల మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, తహసిల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు చేపట్టిన ఎస్సై నరేష్: శాంతిభద్రతలే లక్ష్యం...




**హుజూర్నగర్ ప్రతినిధి, మే 13 (సూర్య సేన) :** హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా చలికంటి నరేష్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. గరిడేపల్లి నుంచి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతలు స్వీకరించిన అనంతరం మాట్లాడుతూ..

పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. ముఖ్యంగా నేర నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# గరిడేపల్లి ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్

**గరిడేపల్లి ప్రతినిధి, మే 13 (సూర్య సేన) :** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా శ్రీకాంత్ గౌడ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయన ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. 2012 బ్యాచ్‌కు చెందిన శ్రీకాంత్ గౌడ్ తొలుత నేరేడుచర్ల పోలీస్‌స్టేషన్‌లో ప్రవేశనరీ ఎస్సైగా పనిచేశారు.



అనంతరం పెన్‌పహాడ్, ఆత్మకూరు పోలీస్‌స్టేషన్లలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సహకారంతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే సమస్యలను పరిష్కరిస్తామని ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# మఠంపల్లి ఎస్సైగా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు



**మఠంపల్లి ప్రతినిధి, మే 13 (సూర్య సేన) :** మునగాల పోలీస్‌స్టేషన్ నుంచి బదిలీపై వచ్చిన ప్రవీణ్ కుమార్ బుధవారం మఠంపల్లి పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానన్నారు. మండలంలో నేర నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. స్థానిక పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ప్రవీణ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# చెత్తను వేయకుండా సూపర్ ప్లాన్



విశాఖపట్టణం మే, 13 (సూర్యసేన ప్రతినిధి): ఖాళీ ప్రదేశాల్లో చెత్త వేయకుండా నివారించేందుకు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకారంతో దీనినిఅమలు చేస్తోంది. చెత్త వేసే ప్రదేశాలను శుభ్రపరి చి.. దేవుడి ఫోటోలు, మొక్కల కుండీలు, ముగ్గులు ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా ఆ ప్రదేశంలో మరోసారి చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొన్ని ప్రదేశాల్లో ఇది మంచి ఫలితాలు ఇవ్వటంతో త్వరలోనే విశాఖ నగరం మొత్తం అనుసరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.వీధుల్లో నడిచివెళ్లేటప్పుడూ.. కొన్నిసార్లు గోడలపై గమనించే ఉంటారు.. ఇక్కడ మూత్రం పోసిన వాడు గాడిద. ఇక్కడ చెత్త వేస్తే శిక్షార్హం.. అంటూ కొటేషన్లు, హెచ్చరిక బోర్డులు గమనించే ఉంటారు. ఎవరెన్ని కొటేషన్లు రాసినా.. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేసినా కొంతమంది మాత్రం పద్ధతి మార్చుకోరు. పరిశుభ్రతతో పనిలేదు.. అధికారులహెచ్చరికలతో అస్సలు అవసరం లేదు..తమ పంథా తమ దే..తమ పని తమదే. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు..చెత్త వేసే స్తూ ఉంటారు. ప్రభుత్వం ఇంటింటికీ చెత్త సేకరణ జరుపుతున్నా.. చెత్త కుండీలు ఏర్పాటు చేసినా క డా ఇలాంటి వారిలో మార్పులు ఆశించడం అత్యాశే అవుతోంది. కాలనీలలోని ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు, చెత్తను పారబోస్తూ అపరిశుభ్ర వాతావరణానికి కారణమ వుతున్నారు. అలాంటి చోట్ల అధికారులు బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఇలాంటి వారిలో ఎలాంటి మార్పూ లేదు.దీంతో ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొ రేషన్ (జీవీఎంసీ) ఓ సరికొత్త ఆలోచన చేసింది. స్థానికుల సహకా రంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలు చేస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తోంది. ఎక్కడైతే వ్యర్థాలను పారేస్తున్నారో అలాంటి ప్రదేశాలను గుర్తించి.. ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంచేస్తున్నారు. ఆ తర్వాత దేవుడి ఫోటోలు పెట్టి.. ముగ్గులు వేస్తున్నారు. మరికొన్ని చోట్ల కుండీలలో మొక్కలు ఉంచుతున్నారు. ప్రయోగాత్మకంగా కొన్నిచోట్ల ఈ పద్ధతి అనుసరించగా సత్ఫలితాలు వచ్చాయి. అ ందుకే విశాఖపట్నం నగరం మొత్తం ఈ విధానం అనుసరించాల నిజీవీఎంసీ ఆలోచనలు చేస్తోంది. దేవుడి ఫోటోలు పెట్టడం, ము గ్గులు పెట్టటంతో చెత్త వేసేవారిలో మార్పు వస్తోంది. తమ చర్యలను విరమించుకుం టున్నారు. దీంతో విశాఖపట్నం మొత్తం ఈకార్యక్రమం అమలు చేసేం దుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 18వవార్డులో ఉన్న ఎంవీపీ కాలనీ సెక్టార్9లో ఇటీవల జీవీఎంసీ ఈ కార్యక్రమం నిర్వహించింది.

# 2వేల 200 కిలోమీటర్లకు గ్రేటర్ హైదరాబాద్




హైదరాబాద్ మే, 13 (సూర్యసేన ప్రతినిధి): తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీని విస్తరించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్‌ను (ఔటర్ రింగ్ రోడ్) ఆనుకుని ఉన్న 27అర్బన్ లోకల్ బాడీలను (మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు) జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా తెలంగాణ మునిసిపల్ యాక్ట్, జీహెచ్ఎంసీ యాక్ట్‌ను సవరణ చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా రాష్ట్రంలో మరో కొత్తడిస్కం (మూడోది) ఏర్పాటునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త డిస్కం పరిధిలోకి ఇరిగేషన్ కనెక్షన్లు, హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లయ్, వ్యవసాయ కనెక్షన్లు, మిషన్ భగీరథ కనెక్షన్స్ వస్తాయన్నారు.ఇక, ప్రతి కార్పొరేటర్ డివిజన్ కు రూ.2కోట్ల విడుదలకు కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. అటు 27 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉఊఓఅ లో కలిపుతూ ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయం జీహెచ్ఎంసీ కౌన్సిల్ ముందు పెట్టారు మేయర్. 2 కోట్ల వరకు పనులకు నిధులు మంజూరు చేయడం మంచి నిర్ణయం అని కార్పొరేటర్లు అన్నారు.2007 వరకు ఓఅఊ 173 చదరపు కిలోమీటర్లు ఉండేది. 2009కి ముందు 100 డివిజన్లు, 2009 తర్వాత 150 డివిజన్లు వచ్చాయి. 625 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరించింది. ఇప్పుడు జీహెచ్ఎంసీ భారీగా విస్తరించనుంది. ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరిస్తే 2వేల 200 చదరపు కిలోమీటర్ల వరకు విస్తరణ జరిగే అవకాశం ఉంది. దీంతో ఉఊఓఅలో డివిజన్లు భారీగా పెరగనున్నాయి.పెద్ద అంబర్ పేట్,జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల,తుక్కుగూడ, మేడ్చల్,నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్,
బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపే ట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్. ఈ విలీనం ద్వారా జీహెచ్ఎంసీ పరిధి, జనాభా భారీగా విస్తరిం చనుంది.ఇక రాష్ట్రంలో మూడో డిస్కం (విద్యుత్ పంపిణీ సంస్థ) ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న టీజీఎస్‌పీడీసీఎల్, టీజీఎన్‌పీడీసీఎల్‌పై ఉన్న రూ. 59,671 కోట్ల నష్టాల భారాన్ని తగ్గించడానికి ఈ నిర్ణయం దోహదపడనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి పథకాలు ప్రస్తుత డిస్కంల పరిధిలో ఉండగా.

# కన్నీరు తెప్పిస్తున్న రొయ్యలు



ఏలూరు, మే, 13 (సూర్యసేన ప్రతినిధి): ఇన్నాళ్లు కాసుల వర్షం కురిపించిన రొయ్యల పెంపకం నేడు కన్నీరు తెప్పిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో రొయ్యల పెంపకం దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంతో పాటు మరొక వైపు రొయ్యల పెంపకం ఖర్చులు విపరీతంగా పెరిగి పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వాలకు మాత్రం వారి సమస్యలు పట్టడం లేదు. ఎగుమతులు ప్రస్తుతం పెద్ద సమస్యను ఎదుర్కొంటున్నాయి. అమెరికా, యూరప్ దేశాలు రొయ్యలపై ఎక్కువ పన్నులు వేసేయడంతో చాలా ఆర్డర్లు రద్దయిపోయాయి. ఈ కారణంగా రాష్ట్రానికి దాదాపు ఇరవై ఐదు కోట్ల రూపాయల మేరకు నష్టం జరిగిందని అంచనా వేస్తున్నారు.రొయ్యల పెంపకంలో వినియోగించే ఫీడో, వినియోగించే మందులు, విద్యుత్తు ఛార్జీలతో ఖర్చు తడిసి మోపెడవుతుంది. తీరా రొయ్యల పంట చేతికి వచ్చేసరికి గిట్టుబాటు ధర లభించడం లేదు. గత కొన్ని రోజులుగా ఎగుమతులు నిలిచిపోయాయి. ఆంధ్రప్రదేశ్ లో ఉత్పత్తి అయ్యే రొయ్యలకు విదేశాల్లో విపరీతమైన డిమాండ్ ఉండేది. కానీ అన్ని దేశాలు రొయ్యల ఎగుమతులపై పన్నులు పెంచడంతో దిగుమతులపై ప్రభావం పడింది. దీంతో దేశీయ మార్కెట్ లో రొయ్యలను విక్రయిస్తుండటంతో ధరలు కిందకు పడిపోయాయి.రొయ్యలు ధరలు భారీగా పడిపోవడంతో పెట్టుబడులు తిరిగి రావడం లేదని రైతులు వాపోతున్నారు. కొంతమంది రైతులు అప్పుల్లో క రుకుపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో రొయ్య పిల్లలను సరఫరా చేసే హేచరీస్, ప్రాసెసింగ్ యూనిట్లు క డా తమ ఉత్పత్తులను తగ్గించుకున్నాయి. రొయ్యల కు డిమాండ్ తగ్గిపోవడంతో ఆ ప్రభావం రవాణా, పోర్టు వంటి వాటిపై క డా పడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమను ఆదుకోవాలని, రొయ్యలకు సరైన గిట్టుబాటు ధర లభించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రైతులకు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఫీడ్, మందులు సబ్సిడీ ప్రాతిపదికన అందించాలని కోరుతున్నారు.

# హస్తినపై మనస్సులో..
# అమరావతిలో తనువు

ఏలూరు, మే, 13 (సూర్యసేన ప్రతినిధి): డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ఎమ్మెల్యే పదవి పట్ల సంతృప్తిగా లేరు. ఆయన చూపంతా హస్తినపైనే ఉంది. గత ఎన్నికల సమయంలో రఘురామ కృష్ణరాజు నరసాపురం పార్లమెంటు టిక్కెట్ కోసం చివర వరక ప్రయత్నించారు. అయితే అది బీజేపీ కోటాలోకి వెళ్లిపోవడంతో ఆయనకు ఎక్కడో ఒకచోట స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఉండి శాసనసభ నుంచి టీడీపీ పోటీ చేయించింది. గెలిచిన తర్వాత డిప్యూటీ స్పీకర్ పదవిని అప్పగించింది. కేబినెట్ ర్యాంకు పదవి అయినప్పటికీ ఆయన మనసంతా ఢిల్లీపైనే ఉ ంది. వచ్చే ఎన్నికల నాటికి తాను పార్లమె ంటు నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని ఆయన భావిస్తున్నట్లే కనపడుతుంది. ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి.ఆయన తన సన్నిహితుల వద్ద చేస్తున్న వ్యాఖ్యలు క డా ఇలాగే ఉంటున్నాయి. అయితే అప్పటికే ఉండి నియోజకవర్గానికి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మంతెన రామరాజు ను ఒప్పించి రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నాయక త్వం ఆ సీటును కేటాయించింది. మంతెన రామరాజుకు నామినే టెడ్ పోస్టు ఇచ్చింది. ఆయనను ఏపీఐఐసీ ఛైర్మన్ గా నియమించింది. అయితే అక్కడ జనసేన లో క డా కొంత అసంతృప్తి కనపడుతుంది. ఉండి నియోజకవర్గం తమకు కావాలని గత ఎన్నికల్లోనే జనసేన గట్టిగా పోరాడింది. అయితే రఘురామ కృష్ణరాజు కోసమే కాకుండా,టీడీపీ సిట్టింగ్ సీటు కావ డంతో జనసేకు ఇవ్వలేదు. పదవి దక్కకపోవడంతో ఆయన అసం తృప్తిగా ఉన్నారని సమాచారం. నాగరాజు శెట్టి బలిజ సామాజికవ ర్గం నేత కావడంతో ఆయన తన అసంతృప్తిని సన్నిహితుల ముందు వెళ్లగక్కుతున్నారట.మరొకవైపు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు మాత్రం వచ్చే ఎన్నికల్లో ఉండి నుంచి పోటీ చేయడానికి పెద్దగా ఇష్టపడటం లేదు. రఘురామ కృష్ణరాజుకు రాష్ట్ర రాజకీయాల క ంటే ఢిల్లీలో ఉండటమే ఎక్కువగా ఇష్టపడతారు.

# కవ్విస్తున్న చైనా

న్యూఢిల్లీ, మే, 13 (సూర్యసేన ప్రతినిధి): భారత్‌తో మంచిగా ఉన్నట్లు నటిస్తూనే వెనుక గోతులు తవ్వే చర్యలో చైనా ఎప్పుడూ ముందు వరుసలోనే ఉంటుంది. తాజాగా పాకిస్థాన్, చైనా సంబంధాలు బలోపేతమయ్యాయంటూ బలుచిస్థాన్ మానవ హక్కుల కార్యకర్త మీర్ యార్ బలూచ్.. భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌కు లేఖ రాయడం చర్చనీయాంశంగా మారింది. చైనా–పాకిస్థాన్ ఎకనామిక్ కారిడార్ (సీపెక్) ప్రాజెక్టు చివరి దశకు చేరుకుందని.. ఈ క్రమంలో తన పెట్టుబడులను కాపాడుకోవడానికి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్న చైనా నేరుగా తన సైన్యాన్ని బలూచిస్థాన్ గడ్డపై దింపేందుకు సిద్ధమవుతోందని లేఖలో రాసుకొచ్చారు.బలూచిస్థాన్‌లో చైనా సైనిక ఉనికి కేవలం స్థానిక ప్రజల సమస్య మాత్రమే కాదని, దీనివల్ల భారత్‌కు కూడా ప్రమాదం పొంచి ఉ ందన్నారు. బలూచిస్థాన్ రక్షణ, తమ దళాల సామర్థ్యాలను బలోపేతం చేయకపోతే దీర్ఘకాలంలో చైనా దళాలు మోహరించే అవకాశముందని, ఇదే జరిగితే భారత్ సరిహద్దులో భద్రతా సవాళ్లు ఊహించని రీతిలో పెరుగుతాయని హెచ్చరించారు. బలూచిస్థాన్ రక్షణకు హానీ కలిగించే ఇలాంటి అపవిత్ర కూటమిని అడ్డుకోవడానికి భారత్, బలూచిస్తాన్ మధ్య పరస్పర సహకారం అవసరమన్నారు.పాక్‌తో కలిసి చైనా పన్నుతున్న కుయుక్తులను అడ్డుకోవడంలో బలూచిస్థాన్ పూర్తి మద్దతు భారత్‌కే ఉ ంటుందని మీర్ యార్ బలూచ్ చెప్పడం ముదావహం.

# అడవులపై వేటు



## వాణిజ్య తోటల పెంపకానికి మోడీ ప్రభుత్వం గ్రీన్ సిగల్
## పరిశ్రమలకు లాభం.. పర్యావరణానికి పెను ముప్పు

న్యూఢిల్లీ మే, 13 (సూర్యసేన ప్రతినిధి): కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలోని అడవులను ప్రయివేటుపరం చేసేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. దేశంలో అటవీ సంరక్షణకు సంబంధించిన చట్టాలను మరింత బలహీనపరుస్తూ కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంఓఇఎఫ్‌సిసి) కీలక నిర్ణయం తీసుకున్నది. అటవీ భూముల్లో ప్రయివేటు, ప్రభుత్వ సంస్థలు వాణిజ్య తోటలు వేసుకునేం దుకు అనుమతిస్తూ సంబంధిత మార్గదర్శకాలకు కీలక సవరణలు చేసింది.
అటవీ భూముల్లో వాణిజ్య తోటలు పెంపకం కార్యక్రమాలను ఇకపై 'అటవీ కార్యకలాపాలు'గా పరిగణిస్తూ.. వాటికి నెట్ ప్రజెంట్ వ్యాల్యూ (ఎన్‌పివి) చెల్లింపు, పరిహార అటవీకరణ వంటి రక్షణ చర్యలను తొలగించింది. 2023లో అమల్లోకి వచ్చిన వన్ (సంరక్షణ మరియు అభివృద్ధి) అధినియం మార్గదర్శకాలకు ఈనెల 2న సవరణలు చేసింది. ఈ సవరణ పరిశ్రమలకు మేలు, అడవుల జీవ వైవిధ్యానికి తీవ్ర నష్టం కలిగించేదిగా ఉన్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. 2023 నాటి మార్గదర్శకాలకు ఈనెల 2న సంబంధిత మంత్రిత్వ శాఖ ఆమోదించిన ఒక సవరణ ద్వారా తాజా మార్పులు చోటు చేసుకున్నాయి. దీంతో అడవుల్లో వాణిజ్య తోటలను ఏర్పాటు చేయడానికి మరిన్ని సడలింపులు ఇచ్చినట్టయ్యింది. ఇప్పటి వరకు అడవి భూమిని లీజుకు తీసుకొని తోటలు వేయాలంటే అది 'అటవీయేతర కార్యకలాపం'గా పరిగణించబడేది. దీనికి ప్రయివేటు లేదా ప్రభుత్వ సంస్థలు తప్పనిసరిగా పరిహార అటవీకరణ చేయాలి. అలాగే 'కంపా'కు ఎన్‌పివి చెల్లించాల్సి ఉండేది. కానీ తాజా సవరణతో ఈ రెండింటినీ కేంద్రం పూర్తిగా తొలగించింది.
ఈ మార్పునకు కారణం?: అటవీ సలహా కమిటీ గతనెల డిసెంబర్ 2న సమావేశమైంది. దేశంలో కాగితం, పల్స్, పేపర్‌బోర్డు దిగుమతులు భారీగా పెరిగాయని పేర్కొన్నది. 2024–25లో కాగితం దిగుమతులు 2.05 మిలియన్ టన్నులకు చేరగా.. 2020–21లో అవి 1.08 మిలియన్ టన్నులే.
ఈ దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు 'క్షీణించిన అడవీ ప్రాంతాల్లో' తోటలు అవసరమని కమిటీ అభిప్రాయపడింది. అందుకే రాష్ట్ర అటవీ శాఖలు రూపొందించే వర్కింగ్ ప్లాన్ లేదా మేనేజ్‌మెంట్ ప్లాన్ ఆధారంగా ప్రభుత్వ–ప్రయివేటు భాగస్వామ్యంతో తోటలు ఏర్పాటు చేయడాన్ని కేంద్రం అనుమతించింది.
నిపుణుల ఆందోళనలు: కేంద్రం నిర్ణయంపై పర్యావరణవేత్తలు, నిపుణుల నుంచి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. "వాణిజ్య తోటలు అడవులు కావు. ఇవి జీవ వైవిధ్యాన్ని నాశనం చేస్తాయి. ఈ మార్పు జీవ సంరక్షణ లక్ష్యాలకు పూర్తిగా విరుద్ధం" అని పర్యావరణవేత్త రిత్విక్ దత్తా అన్నారు. "నిబంధనలను మరింత సడలించారు. పరిశ్రమలకు లాభం చేకూర్చేందుకే ఈ మార్పును తీసుకొచ్చారు. దేశ పర్యావరణ భద్రతకు ఇది ప్రమాదకరం" అని మాజీ ఐఎఫ్ఎస్ అధికారి ప్రకృతి శ్రీవాస్తవ తెలిపారు. 'ప్రయివేటు సంస్థలు వేగంగా పెరిగే యూకలిప్టస్, టీక్ వంటి చెట్లనే పెంచుతాయి. ఇవి వన్యప్రాణులకు అవసరమైన పొదలు, మృత వృలు, సహజ నిర్మాణాన్ని కలిగి ఉండవు. ఒక తోట ఎన్నటికీ అడవి కాలేదు" అని ఓ సీనియర్ అధికారి చెప్పారు. ఈ నిర్ణయం దేశంలోని అడవులకు విపత్తు కలిగిస్తుందని మాజీ ఐఎఫ్ఎస్ అధికారి ఆర్‌పీ బాల్వాన్ ఘాటుగా వ్యాఖ్యానించారు. పరిశ్రమల ప్రయోజనం కోసమే ఈ నిర్ణయాన్ని తీసుకున్నారనీ, 1980 నుంచి కార్పొరేట్లు అడవీ భూమిపై కన్నేశాయని అన్నారు. తాజా నిర్ణయంతో వాటికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయని తెలిపారు. రాజకీయ దుమారం: కేంద్రం నిర్ణయం ఇటు రాజకీయంగానూ తీవ్ర దుమారాన్నే రేపుతున్నది. కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ తాజా మార్పులను తీవ్రంగా తప్పుబట్టారు. 2023లో ఫారెస్ట్ కన్జర్వేషన్ యాక్ట్ సవరణల సమయంలోనే అడవుల ప్రయివేటీకరణ జరుగుతుం దని తాము హెచ్చరించామని ఆయన గుర్తు చేశారు. తాజా పరిణామం దానికి నిదర్శనమనీ, ఇది ఆరంభం మాత్రమేనని ఆయన ట్వీట్ చేశారు. వన్ అధినయం చట్టంలోని సెక్షన్ 3సి కేంద్రానికి ప్రత్యేక అధికారాలను కల్పించింది. పార్లమెంటు అనుమతి లేకుండానే కేంద్రం ఆదేశాలు, సవరణలు చేయొచ్చు. దీంతో తాజా నిర్ణయం సర్వత్రా తీవ్ర ఆందోళనను కలిగిస్తున్నది. దేశంలోని అడవుల పరిరక్షణ, జీవవైవిధ్యం, వన్యప్రాణుల భద్రత.




# నటిస్తున్నానంతే.. భయపడకు



శారీరకంగా ఎన్ని రకాల సమస్యలు ఉన్నా అనుకున్న సమయానికి షూటింగులకు హాజరు కావాల్సిన పరిస్థితి సినిమా వాళ్లది. ముఖ్యంగా ఈ విషయంలో కథానాయికలు బాగా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉంటారు. తాజాగా ఓ బిడ్డకు జన్మినిచ్చిన బాలీవుడ్ భామ కియారా ఆద్వానీ ఈ విషయంపై ఆసక్తికరంగా మాట్లాడారు. 'నాకు ప్రెగ్నెన్సీ ఎప్పుడు ఖరారైంది? షూటింగులను ఎలా మేనేజ్ చేశాను? అనే విషయాలపై చాలామందికి పలు అనుమానాలున్నాయి.
వారందరికీ క్లారిటీ ఇవ్వాలనుకుంటున్నా. గర్భందాల్చిన ఏడో నెల వరకూ నేను నటిస్తూనే ఉన్నా. ఈ విషయం నా దర్శక, నిర్మాతలకు మాత్రమే తెలుసు. షాట్ ముగియగానే కారవాన్‌లోకి వెళ్లి, కడుపులో ఉన్న నా బిడ్డతోమాట్లాడేదాన్ని. 'కేవలం నటిస్తున్నానంతే.. భయపడకు' అంటూ నా బిడ్డకు భరోసా ఇచ్చేదాన్ని. 'వార్2'లో బికినీ సీన్‌పై కూడా చా లా వార్తలొచ్చాయి.
ఆ టైమ్‌లో నేను ప్రెగ్నెంట్ కాబట్టి, ఏఐ ద్వారా ఆ సీన్స్ మేనేజ్ చేశారని చాలా మంది రాశారు. అందులో ఏ మాత్రం నిజం లేదు. ఆఫిజిక్ నాదే. బికినీ ఫిజిక్ కోసం కఠోరమైన క్రమశిక్షణ పాటిస్తే ఆ రూపం వచ్చింది. అయితే.. ఆ సీన్స్ తీసేటప్పుడు నేను రెండో నెల గర్భిణిని. కాబట్టే తేడా కనిపించలేదు.'అంటూ చెప్పుకొచ్చింది కియారా అద్వానీ. ప్రస్తుతం 'కేజీఎఫ్'ఫేం యష్ 'టాక్సిక్' సినిమాలో ఆమె కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే.


# మీనా కూతురు నైనిక ఫొటో వైరల్



సీనియర్ నటి మీనా తన వ్యక్తిగత జీవితం విషయంలో, ముఖ్యంగా తన కూతురు నైనిక ప్రైవసీ విషయంలో ఎంత జాగ్రత్తగా ఉంటారో అభిమానులకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. బాలనటిగా 'తేరి' (తెలుగులో పోలీసోడు) సినిమాతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్న నైనిక, ఆ తర్వాత వెండితెరపై చాలా అరుదుగా మాత్రమే కనిపించింది. తన కూతురు సాధారణ జీవితం గడపాలని, చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని మీనా తీసుకున్న నిర్ణయమే దీనికి కారణం. ఇంతటి జాగ్రత్తలు తీసుకుంటున్న సమయంలో, తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఒక ఫొటో మీనా అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. క్రిస్మస్ సందర్భంగా మీనా పక్కన నైనిక నిలబడి ఉన్నట్లు కనిపిస్తున్న ఆ ఫొటో నెట్టింట విస్తృతంగా షేర్ అవుతోంది. దీంతో "ఇన్ని రోజులు బయటకు రానివ్వని నైనిక ఫొటో ఇప్పుడు ఎలా లీక్ అయ్యింది?" అనే సందేహాలు మొదలయ్యాయి. నిశితంగా పరిశీలిస్తే, ప్రస్తుతం వైరల్ అవుతున్న ఫొటో ఒరిజినల్ కాదని, అది పూర్తిగా ఎడిట్ చేసిన ఫేక్ పిక్ అని స్పష్టమవుతోంది. మీనా విడిగా దిగిన ఒక తాజా ఫొటోను, నైనికకు సంబంధించిన పాత ఫొటోతో కలిపి ఎవరో కావాలని ఎడిట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది.
ఇద్దరి హెయిర్ స్టైల్, లైటింగ్, ఫొటో క్వాలిటీ తేడాగా ఉండటం వల్ల ఇది ఫేక్ అన్న విషయం ఇట్టే అర్థమవుతోంది. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ఆ ఫొటోను షేర్ చేసిన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ నైనికదని చెప్పుకుంటున్నా, అది నిజమైన అకౌంటా? ఫేక్ అకౌంటా? అన్న దానిపై కూడా స్పష్టత లేదు. మీనా స్వయంగా బాలనటిగా కెరీర్ ప్రారంభించిన వ్యక్తి.

# ఎన్టీఆర్, నీల్ సినిమాలో తల్లిగా కాజోల్





అగ్ర హీరో ఎన్టీఆర్ నటిస్తున్న పీరియాడిక్ పానిండియా యాక్షన్ డ్రామా 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్). ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతున్నది.
ఎన్టీఆర్ కెరీర్‌లోనే గుర్తుండిపోయేలా ఈ సినిమాను దర్శకుడు ప్రశాంత్‌నీల్ తెరకెక్కిస్తున్నారని మేకర్స్ చెబుతున్నారు. ఇందులో ఎన్టీఆర్ పాత్ర నెవర్ బిఫోర్ అనే స్థాయిలో ఉంటుందని తెలుస్తున్నది. కథ డిమాండ్ మేరకు ఈ సినిమా కోసమే భారీగా బరువు తగ్గారు తారక్. ఇప్పటివరకూ కర్ణాటకలోనూ విదేశాల్లోనూ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ప్రస్తుతం భాగ్యనగరంలో చిత్రీకరణ జరుగుతున్నది.




# బాడీ షేమింగ్‌తో నరకం చూశా..





ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖా వాణి కుమార్తెగా ప్రేక్షకులకు పరిచయమైన సుప్రిత ఇటీవల తన వ్యక్తిగత జీవితంలోని కఠిన అనుభవాలను గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. సోషల్ మీడియా స్టార్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, ప్రస్తుతం హీరోయిన్‌గా సినీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సుప్రిత, సోషల్ మీడియాలో ఎదురైన విమర్శలు, బాడీ షేమింగ్ కామెంట్లు తనపై తీవ్ర ప్రభావం చూపాయని చెప్పారు. బరువు తగ్గాలనే ఆరాటంలో తాను అనుసరించిన తప్పుడు ఆహారపు అలవాట్లు తన ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీశాయని వెల్లడించారు.రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తర్వాత ఒక్కసారిగా హెవీ ఫుడ్ తీసుకునేదాన్ని. దీంతో వాంతులు, తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వచ్చాయి. 15 రోజుల పాటు ఆసుపత్రిలో ఉండాల్సి వచ్చింది. నీళ్లు తాగినా కూడా పడని పరిస్థితి. ఆ నొప్పి తట్టుకోలేక ఒక దశలో 'నన్ను చంపేయండి' అని అమ్మను అడిగాను అంటూ తన అనుభవాన్ని వివరించారు. ఈ ఘటన తనను మానసికంగా కూడా తీవ్రంగా ప్రభావితం చేసిందని చెప్పారు. ప్రస్తుతం పూర్తిగా కోలుకున్న సుప్రిత తన కెరీర్‌పై స్పష్టతతో ముందుకు సాగుతున్నారు. కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితం కాకుండా, మంచి ప్రాధాన్యత ఉన్న పాత్రలు వస్తే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కూడా నటించడానికి సిద్ధమని తెలిపారు. ఇక అగ్ర హీరోల సినిమాల్లో కూడా తాను నటించాలనే ఆసక్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ సినిమాల్లో చెల్లెలి పాత్రలు వచ్చినా చేయడానికి రెడీ అని చెప్పారు. అయితే తనకు ఇష్టమైన విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేని సరసన అలాంటి పాత్రలు చేయడం కష్టమని సరదాగా వ్యాఖ్యానించారు. సుప్రిత ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. తల్లి ప్రోత్సాహంతో నటనలో శిక్షణ తీసుకున్న ఆమె, ఇప్పటికే కొన్ని సినిమాల ద్వారా ప్రేక్షకులను అలరించారు. బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ చౌదరి సరసన నటిస్తున్న 'చౌదరి గారి అబ్బాయితో నాయుడు గారి అమ్మాయి' సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. 2019లో 'మనీ మైండెడ్ గర్ల్ ఫ్రెండ్' షార్ట్ ఫిల్మ్‌తో ప్రారంభమైన సుప్రిత ప్రయాణం, ఇప్పుడు వెండితెరపై మరింత బలంగా కొనసాగుతోంది. గ్లామర్‌తో పాటు నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను ఎంచుకుంటూ, తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకునే దిశగా ఆమె అడుగులు వేస్తున్నారు.

# మళ్లీ సందడికి సిద్ధమైన సుకుమార్-రామ్ చరణ్ కాంబో..



రామ్ చరణ్-సుకుమార్ కాంబోలో వచ్చిన రంగస్థలం టాలీవుడ్‌లో భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ఈ మూవీ తర్వాత అదే జోడీ మరోసారి ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు సుకుమార్, స్టార్ హీరో రామ్ చరణ్ కలిసి ఆర్‌సీ17(వర్కింగ్ టైటిల్) పేరుతో కొత్త సినిమాను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్‌పై సినీ వర్గాల్లో భారీ ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని జూలై నెల నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. సుకుమార్ కథా పనులను పూర్తిచేసి, ప్రస్తుతం చివరి మెరుగులు దిద్దుతున్నారని తెలుస్తోంది. రంగస్థలం తరహాలోనే గ్రామీణ నేపథ్యంలో, భావోద్వేగాలు మరియు మాస్ అంశాలతో ఈ సినిమా రూపొందనున్నట్లు సమాచారం. సంగీతాన్ని దేవి శ్రీ ప్రసాద్ అందించనున్నారు. గతంలో వచ్చిన రంగస్థలం చిత్రం వసూళ్ల పరంగా మాత్రమే కాకుండా విమర్శకుల ప్రశంసలు కూడా అందుకుంది. చిట్టిబాబు పాత్రలో రామ్ చరణ్ నటన ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. అందుకే ఇప్పుడు ఈ కొత్త సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. మరోవైపు, రామ్ చరణ్ నటించిన 'పెద్ది' చిత్రం త్వరలో విడుదలకు సిద్ధమవుతోంది. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ క్రీడా నేపథ్యంలో సాగే యాక్షన్ కథాచిత్రం జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో చరణ్ 'పెద్ది పెహిల్వాన్' పాత్రలో కనిపించనుండగా, జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. శివ రాజ్‌కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంగీతాన్ని ఏ.ఆర్. రెహమాన్ అందిస్తున్నారు. ఇలా వరుస సినిమాలతో రామ్ చరణ్ మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు.

# భానుచందర్ లేటెస్ట్ లుక్ వైరల్..

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో 80, 90వ దశకాల్లో యాక్షన్ హీరోగా ప్రత్యేక గుర్తింపు సంపాదించిన భానుచందర్ తాజాగా మరోసారి వార్తల్లో నిలిచారు. ఒకప్పుడు చాక్లెట్ బాయ్‌గా, తర్వాత పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలతో ప్రేక్షకులను అలరించిన ఆయన, ప్రస్తుతం సెకండ్ ఇన్నింగ్స్‌లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొనసాగుతున్నారు. అయితే ఇప్పుడు ఆయన లేటెస్ట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ నెటిజన్లను ఆశ్చర్యపరుస్తోంది. కోనసీమలోని అమలాపురానికి చెందిన ప్రముఖ వంట మాస్టర్, "గోదావరి రుచులు" అధినేత చిట్టిబాబుకు భానుచందర్ వీరాభిమాని. చిట్టిబాబు వంటకాల రుచికి ఫిదా అయిన సెలబ్రిటీలలో భానుచందర్ కూడా ఒకరు. ఈ సందర్భంగా చిట్టిబాబు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా భానుచందర్ ప్రత్యేక వీడియో సందేశం ద్వారా శుభాకాంక్షలు తెలిపారు.




EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **PALVAI JANAIAH,** PRINTED AT **R K ART PRINTERS,** H.NO. 1-9-277/23/B, VIDYANAGAR, NALLAKUNTA, HYDERABAD-500044, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 2-1-115/3/16/1, MAMILLAGADDA, SURYAPET-508213,NALGONDA DISTRICT, TELANGANA STATE. **EDITOR : PALVAI JANAIAH,**
**RNI. No: TELTEL/2023/85598,** CELL: 9951241048, EMAIL : srptsurya@gmail.com